నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy | సోమవారం 02-11-2026 MONDAY 02-11-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 143 Issue : 143 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/-

అన్నీ కోల్పోయినా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోకూడదు, అదొక్కటి చాలు కోల్పోయిన వాటిని తిరిగి తెచ్చుకోవడానికి

- మక్సిం గోర్కీ

'జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ'..

ఢిల్లీ సభలో రాహుల్ గాంధీ హెచ్చరిక!



న్యూ ఢిల్లీ (నమస్తే హైదరాబాద్): ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను పదవి నుంచి తొలగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత తమ పోరాటం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

"జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ" అంటూ ప్రధానిని ఉద్దేశించి హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ లేకపోతే మోదీ ప్రధాని, అమిత్ షా హోంమంత్రి అయ్యేవారు కాదని వ్యాఖ్యానించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా కూడా ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకతో

మిగతా 2లో...

తాగునీటి కోసం రూ.120 కోట్లు




మంత్రి సీతక్క

హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడబో యే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు, ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం రూ.కోటి చొప్పున కేటాయిం చినట్లు వెల్లడించారు.ఈ నిధులతో ప్రజలకు తాగునీటిని

మిగతా 2లో...

సీఈసీని అడ్డుపెట్టుకుని బీజేపీ విజయం

మోదీని సాగనంపాలి, రాజ్యాంగాన్ని కాపాడాలి



న్యూ ఢిల్లీ (నమస్తే హైదరాబాద్): సీబీఐ, ఈడీలతో పనిజరగకపోవడంతో బీజేపీ ఏకంగా ఎన్నికల సంఘాన్ని వాడుకుంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని కాంగ్రెస్ సహా ఇండీ కూటమి నేతలు ఆరోపించారు. యు వత, మహిళలు, దళితుల ఓట్లను మోదీ, అమిత్ షాలు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని బీజేపీ ఓట్లు చీల్చుతోందని, ఆయనను తక్షణమే తొలగించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ మేరకు దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండీ కూటమి నిర్వహించిన చలో దిల్లీ సభలో ప్రతిపక్ష నేతలు కేంద్రంతో పాటు, ఎన్నికల సంఘంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, వామపక్ష నాయకులు పాల్గొన్నారు.గతంలో విపక్షాలను భయపెట్టేందుకు సీబీఐ, ఈడీ, ఐటీలను వాడుకున్న బీజేపీ, ఇప్పుడు వాటితో పనిజరగకపోవడంతో ఏకంగా ఎన్నికల సంఘాన్ని వాడుకుంటోందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు.

మిగతా 2లో...

తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలను వానరసేనగా

అభివర్ణించిన సీఎం

- ప్రధాని మోదీని రావణుడితో పోల్చిన సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసన
- మోదీపై రేవంత్ రెడ్డి విమర్శలు
- ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తోందని ఆరోపణ
- దేశవ్యాప్తంగా 13.5 కోట్ల ఓట్లను తొలగించారని వెల్లడి
- రేవంత్ వ్యాఖ్యలు అవమానకరం అంటూ బీజేపీ ఎదురుదాడి



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీని రావణుడితో పోల్చారు. ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఛలో ఢిల్లీ' నిరసన ర్యాలీ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, తెలంగాణ నుంచి ఢిల్లీ వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను 'వానర సేన'గా అభివ ర్ణించారు.ఆదివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మా ట్లాడుతూ రామాయణాన్ని ఉటంకించారు. "శ్రీలంకలో రావణుడిని ఓడించడానికి

మిగతా 2లో...

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు..

43 మంది మహిళలకు విముక్తి

- హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు
- నిందితుల చెర నుంచి 43 మంది మహిళలకు విముక్తి కల్పించిన పోలీసులు
- ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యం గా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు

మిగతా 2లో...

ఓట్‌చోరీపై రాంలీలా మైదాన్‌లో

పోరాటం చేస్తాం



ఢిల్లీ, (నమస్తే హైదరాబాద్): దేశంలో ఓట్ల తొలగింపు వ్యవహా రంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పం దించారు. ఓట్‌చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదిక గా యుద్ధం చేస్తామని ప్రకటిం చారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లను తొలగించార ని.. ముఖ్యంగా పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నార ని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మొత్తం 20 కోట్ల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని.. అలాంటి ఓటు హక్కును కాలరాసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు ద్వారా మరోసారి అధికార పీఠాన్ని దక్కించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దేశంలోని పేదలు, సామాన్య ప్రజల ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.రాంలీలా మైదాన్‌లో నిర్వహించనున్న పోరాటానికి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంపై సీఎం రేవంత్

ముగిసిన ఏపీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

నవంబర్ 3న ఫలితాలు

- ఏపీలో 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్
- సాయంత్రం 5 గంటలకు ముగిసిన పోలింగ్ క్యూలో ఉన్నవారికి అవకాశం
- నగరాల్లో తక్కువ, చిన్న పట్టణాల్లో అధిక పోలింగ్ శాతం నమోదు
- మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు 48.03 శాతంగా వెల్లడి



అమరావతి(నమస్తే హైదరాబాద్): ఆంధ్రప్రదే శ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్) ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివా రం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రవ్యా ప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరిపి, ఫలితాలను వెల్లడించనున్నారు. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరే షన్లు, 79 మున్సిపాలిటీలు/ నగర పం చాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే 8 చోట్ల చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మిగిలిన స్థానాలకు ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. నిర్దేశిత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిల్చున్న ఓటర్లందరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఈ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 99 లక్షల మంది ఓటర్లు అర్హత పొందగా, 11,000 పైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.ఓటింగ్ సరళి.. ఆసక్తికర గణాంకాలుఈ ఎన్నికల్లో ఓటింగ్ సరళి విభిన్నంగా కనిపించింది. ప్రధాన నగరాల్లో ఓటర్లు ఓటు వేయడానికి పెద్దగా ఆసక్తి చూపకపోగా, చిన్న పట్టణాలు, మున్సిపాలిటీల్లో మాత్రం

మిగతా 2లో...

కేటీఆర్ పాస్‌పోర్ట్ వివాదం

యథాతథ స్థితి కొనసాగించాలన్న హైకోర్టు

- 'ఓట్ చోరీ'పై నిరసన.. రాహుల్, రేవంత్‌పై కేటీఆర్ ఘాటు సెటైర్లు
- ఢిల్లీలో 'ఓట్ చోరీ' నిరసనపై కాంగ్రెస్‌ను విమర్శించిన కేటీఆర్
- 'ఓట్ ఫర్ నోట్ చోర్'తో రాహుల్ గాంధీ ధర్నా చేస్తున్నారంటూ సెటైర్
- 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశాన్ని ప్రస్తావన
- ఎన్నికల కమిషనర్ రాజీనామా కోరుతూ విపక్షాల 'చలో ఢిల్లీ'



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు (కేటీఆర్) ధ్వజమెత్తారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలపై నవంబర్ 1న ఢిల్లీలో 'ఇండియా' కూటమి తలపెట్టిన నిరసనను ఉద్దేశించి ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా ఎద్దేవా చేశారు.

ఈ మేరకు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "'ఓటుకు నోటు దొంగ'తో కలిసి 'ఎమ్మెల్యేల దొంగ' ఢిల్లీలో 'ఓట్ల చోరీ'కి వ్యతిరేకంగా నిరసన చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది" అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులను ప్రోత్సహించిన రాహుల్ గాంధీ, ఇప్పుడు 'ఓటుకు నోటు' కేసులో నిందితుడైన రేవంత్ రెడ్డితో కలిసి దేశంలో ఓట్ల దొంగతనం గురించి ధర్నా చేయడం

మిగతా 2లో...

సూర్యాపేటలో 150 కిలోల

గంజాయి పట్టివేత



సూర్యాపేట,(నమస్తే హైదరాబాద్): జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి లభ్య మవడం కలకల ం రేపింది. 150 కిలోల గంజాయిని తం లిస్తున్న యువకులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎ స్పీ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.సూర్యాపేట జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు.. జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 150 కేజీల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు యువకుల ముఠాపై పోలీసులు దాడి చేశారు. కాగా.. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో ముగ్గురు

మిగతా 2లో...

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా

నకిలీ నోట్లు పట్టివేత

- నిందితుడు అరెస్ట్



సికింద్రాబాద్ (నమస్తే హైదరాబాద్): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టుబడిన ఘటన కల కలం రేపింది. నిందితుడు ముంబయి ఎల్?టీటీ ఎక్స్‌ప్రెస్ జనరల్ కోచ్‌లో జైపూర్ నుంచి ముంబయి నగరానికి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. రాజస్థాన్‌లోని బికనీర్ ప్రాంతానికి చెందిన శివరతన్ మహియా అనే వ్యక్తిని అదుపులోకి

మిగతా 2లో...

2లో

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

న్యూఢిల్లీ, నవంబర్ 01: ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావోదేశ్ బచావో' భారీ బహిరంగ సభతో ఢిల్లీ జనసంద్రమైంది. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, నిరసనకారులతో రాంలీలా మైదానం, కన్నాట్ ప్లేస్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం మింటో రోడ్ జంక్షన్ నుంచి సభా ప్రాంగణం వరకు నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో', 'ఓట్ చోర్‌గద్దీ ఛోడ్' నినాదాలతో మద్దతుదారులు హోరెత్తించారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తదితర నేతలు ఓపెన్ టాప్ వాహనాల్లో ర్యాలీకి చేరుకున్నారు. ప్రియాంకాగాంధీ, ఫరూక్ అబ్దుల్లా, తేజస్వి యాదవ్, సంజయ్ రౌత్, సుప్రియా సూలే తదితరులు కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా వివిధ రాష్ట్రాల మద్దతుదారులు సంప్రదాయ దుస్తులు, జానపద నృత్యాలు, డప్పు వాయిద్యాలతో నిరసన తెలిపారు. **తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలింపు** సభకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 8 వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. దీంతో తెలంగాణ, ఏపీ భవన్‌లు కిటకిటలాడాయి. తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ సమయంలో సీపీఐ నేత డి. రాజా అస్వస్థతకు గురికాగా, రాహుల్‌గాంధీ తన కాన్వాయ్‌ను నిలిపి ఆయనను ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. భారీ సభ నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సుమారు 10 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.

ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

అమరావతి, నవంబర్ 01: ఆంధ్రప్రదేశ్‌లో 92 పట్టణ స్థానిక సంస్థలకు ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు పూర్తయింది. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 99.35 లక్షల మంది ఓటర్ల కోసం 11,378 పోలింగ్ కేంద్రా లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు 48.03 శాతం పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు. సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ సిబ్బంది నుంచి పూర్తి వివరాలు అందిన అనంతరం తుది పోలింగ్ శాతాన్ని ప్రకటిస్తామని తెలిపారు. విజయ వాడ నగరపాలక సంస్థ 55వ డివిజన్‌లో సాంకేతిక కారణాలతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభం కావడం తో రాత్రి 7.30 గంటల వరకు ఓటింగ్‌కు అనుమతి ంచారు. **చెదురుమదురు ఘటనలు.. 275 కేసులు** కడప, కర్నూలు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ సందర్భంగా సుమారు 40 ఘటనలు నమోదైనట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు 275 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వెల్లడించారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలి ంచి, ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు.**3న ఓట్ల లెక్కింపు** ఈ ఎన్నికల్లో మేయర్, చైర్‌పర్సన్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన 10,262 మంది అభ్యర్థుల భవి తవ్యం బ్యాలెట్ పెట్టెల్లో భద్రంగా ఉంది. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు

బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా?

మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్



పులివెందుల, నవంబర్ 01:పోలీసుల సహకారంతో టీడీపీ నాయకులు పోలింగ్ కేంద్రాలను ఆక్రమించి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఆదివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే పలు పోలింగ్ కేంద్రాలను టీడీపీ కార్యకర్తలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వైసీపీ ఏజెంట్లను కేంద్రాల్లోకి అనుమతించడం లేదని, ఓటు వేసేందుకు వచ్చిన వారిని ఇప్పటికే ఓటు వేశారంటూ వెనక్కి పంపుతున్నారని తెలిపారు. వైసీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మపై దాడి చేశారని, కౌన్సిలర్ అభ్యర్థులను పోలీసులు స్టేషన్‌కు తరలించారని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులపైనా దాడులు జరిగినట్లు ఆరోపిం చారు.ఈ ఘటనలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు జగన్ తెలిపారు. సుమారు 70 మంది ఏజెం ట్లతో కలిసి మున్సిపల్ రిటర్నింగ్ అధికారిని కలసి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. పులివెందులతో పాటు కడప, జమ్మలమడుగు, మదనపల్లె, తాడిపత్రి, చీమకుర్తి మున్సిపాలిటీల్లోనూ దౌర్జన్యాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పేర్కొంటూ, ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

మురసు తుఫాన్ ఎఫెక్ట్.. తెలంగాణకు భారీ వర్ష సూచన!

ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. మరో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్‌లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం



హైదరాబాద్, నవంబర్ 01: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే అక్టోబర్ 28న 'అర్నబ్' తుఫాన్ తీరం దాటగా, వారం రోజులు గడవకముందే మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై పడనుంది. సోమ, మంగళవారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.**ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్** మురసు తుఫాన్ ప్రభావంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.**మంగళవారం అత్యంత భారీ వర్షాలు**మురసు తుఫాన్ నెల్లూరునర్సాపూర్ మధ్య దక్షిణ కోస్తాంధ్ర తీరాన్ని సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయంలోపు దాటే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. మంగళవారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. **హైదరాబాద్‌లోనూ వర్షాలు**రాజధాని హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగవచ్చని వెల్లడించింది. ప్రజలు వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

'జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ'..

పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు.
2024 ఎన్నికల తర్వాత దేశంలోని 15 శాతం మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని రాహుల్ పేర్కొన్నారు. ఆ ఎన్నికలు చట్టవిరుద్ధంగా జరిగాయని, ప్రజల తీర్పును దొంగిలించారని ఆరోపించారు. ఓటర్ల పేర్ల తొలగింపు దేశద్రోహంతో సమానమని, ఇది అత్యంత తీవ్రమైన కేసుల్లో ఒకటని అభివర్ణించారు. ఈ ఆరోపణలకు ఎన్నికల సంఘం వెల్లడించిన గణాంకాలే ఆధారమని చెప్పారు.దేశ సంపద కొంత మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని రాహుల్ విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు తగిన ప్రతిఫలం దక్కాలని, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రావాలని అన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులకు హక్కులు దక్కడం లేదని ఆరోపించారు. దేశం ఇద్దరు ముగ్గురు సంపన్నుల సొత్తు కాదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని స్పష్టం చేశారు.అందరూ స్వేచ్ఛగా జీవిస్తూ, తమ కష్టానికి తగిన ఫలితం పొందే భారతదేశం కావాలని ఆకాంక్షించారు. తనకు మతం కంటే ప్రతి భారతీయుడి గొంతుకే ముఖ్యమని చెప్పారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లపై తనకు వ్యక్తిగత ద్వేషం లేదని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయబోమని అన్నారు. ప్రేమ, అహింస మార్గంలోనే పోరాడతామని, అయితే రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి మాత్రం అనుమతించబోమని హెచ్చరించారు.

తాగునీటి కోసం రూ.120 కోట్లు

ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించా రు. మిషన్ భగీరథ, ప్రజారోగ్యశాఖ అధికారు లతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. నీటి ఎద్దడి ఎక్కువ ఉండే ప్రాంతాల్లో స్థానిక వనరులకు ప్రత్యామ్నాయంగా బోరు బావులను అద్దెకు తీసుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

సీఈసీని అడ్డుపెట్టుకుని బీజేపీ విజయం

'చలో దిల్లీ' సభలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను మోదీ, అమిత్ షాలు కాపాడుతున్నారని, ఆయన కోసం ఎంతోమందిని జైలులో పెడుతున్నారని ఆరోపించారు. సీఈసీని అడ్డుపెట్టుకునే బీజేపీ పలు రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచిందని విమర్శించారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు మోదీని సాగనంపాలని పిలుపునిచ్చిన ఖర్గే, "మోదీ హఠావో దేశ్ బచావో" అని నినదించారు.రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే తపన దేశంలోని అందరిలో కనిపిస్తోందని సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో బీజేపీ ప్రజలను మోసం చేస్తోందని, యూపీలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఒక్క ఉత్తర్‌ప్రదేశ్‌లోనే 1.17 కోట్ల మంది ఓట్లను తొలగించారని ఆరోపించిన ఆయన, బీజేపీ ప్రజల మద్దతుతో కాకుండా ఎన్నికల సంఘం సహకారంతోనే గెలుస్తోందని మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వ్యతిరేక ఓట్లను తొలగించి అనుసరించిన విధానాన్నే దేశమంతా అమలు చేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. యూపీ ఉపఎన్నికల్లో బీజేపీ ఎన్నో అక్రమాలకు పాల్పడిందని, ప్రజలను భయపెట్టి ఓటు వేయకుండా చేశారని అఖిలేశ్ ఆరోపించారు. మహాభారతంలో శకుని పాత్రను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాముడి గుడి విరాళాలను సైతం బీజేపీ చోరీ చేసిందని ఆరోపించిన అఖిలేశ్, బీజేపీ పతనం యూపీ ఎన్నికలతోనే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలను వానరసేనగా

రాముడికి సహాయం చేయడానికి వానర సేన ఎలా తరలివెళ్లిందో, అదేవిధంగా రావణుడి లాంటి మోదీని ఓడించడానికి తెలంగాణ నుంచి మా వానర సేన ఢిల్లీకి వచ్చింది" అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేదల ఓట్లను తొలగించి, బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల ఓట్లను తొలగించారని, ఈ సంఖ్య 20 కోట్లకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన విమర్శించారు.

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు..

విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు.బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ. 20,000 నుంచి రూ. 30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.దాడుల సమయంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు.

ఓట్‌చోరీపై రాంలీలా మైదాన్‌లో

రెడ్డి స్పందిస్తూ.. రైళ్లు ఇవ్వకపోయినా భారీ సంఖ్యలో జనం ఢిల్లీకి చేరుకున్నారని అన్నారు. ప్రజల్లో ఓటు హక్కు పరిరక్షణపై ఉన్న చైతన్యానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని దేశవ్యాప్త సమస్యగా అభివర్ణిస్తూ.. దీనిపై రాంలీలా మైదాన్ వేదికగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం.. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండేలా చూడటం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మళ్లీ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు

కేటీఆర్ పాస్‌పోర్ట్ వివాదం.

విద్దూరంగా ఉందని విమర్శించారు. "భారత ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి" అంటూ తన పోస్ట్‌ను ముగించారు. ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలో నిరసన చేపట్టనున్నాయి. కన్నాట్ ప్లేస్ నుంచి రాంలీలా మైదానం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు రాహుల్ గాంధీ ప్రకటించారు. అయితే, ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు.

సూర్యాపేటలో 150 కిలోల

పరారయ్యారు. ఈ మేరకు నిందితుల నుంచి 150 కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసున్నారు. రాజమండ్రి నుంచి బెంగుళూరుకు గంజాయిను తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ దందాతో ఎవరెవరికి సంబంధం ఉంది. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి వీరికి ఎలా లభించింది అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా

తీసుకుని అతడి నుంచి రూ. 60 లక్షల విలువైన నకిలీ కరెన్సీ నోట్లను వారు స్వాధీనం చేసుకున్నారు.
ప్రధాన నిందితుడి కోసం గాలింపుఈ కేసులో మరో నిందితుడు ఓ ప్రకాశ్? నకిలీ కరెన్సీ నోట్ల బ్యాగ్‌ను అక్టోబర్ 28న జైపూర్ రైల్వే స్టేషన్‌లో శివరతన్?కు ఇచ్చి, ముంబయిలోని ఓ వ్యక్తికి అందజేయాలని సూచించాడు. నకిలీ నోట్లు తరలించినందుకు రూ. 2.20 లక్షలు ఇస్తానని వారు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఒప్పందం మేరకు మైసూర్? ఎక్స్‌ప్రెస్‌లో కాచిగూడ చేరుకున్న నిందితుడు అక్టోబర్ 31న ముంబయి ఎల్?టీటీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తుండగా రైల్వే పోలీసులు పట్టుకున్నారు.

ముగిసిన ఏపీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు పోలింగ్ శాతం 48.03%గా నమోదైంది. ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి చోట్ల పోలింగ్ మందకొడిగా సాగింది.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి : మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి

* ఉప్పల్ లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం పై కాంగ్రెస్ ప్రత్యేక చొరవ



ఉప్పల్, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందేలా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని భారత్‌నగర్‌లో మాల్ మైసమ్మ దేవాలయం వద్ద ఆదివారం ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు.కాంగ్రెస్ యువ నాయకుడు బచ్చ శివకుమార్ కురుమ ఆధ్వర్యంలో, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరై ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి, స్థానికులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు కలిగి ఉండటం ప్రతి అర్హుడైన పౌరుడికి ముఖ్యమని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేస్తూ, అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని, ఓటరు నమోదు పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బజార్ జగన్నాథ గౌడ్, తుమ్మల దేవిరెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, భూసం రఘునాథరెడ్డి, అలుగు అనిల్, సతీష్ ముదిరాజ్, బచ్చారాం, ఐ జార్ నవీన్ గౌడ్, టైసన్, బడిగా మల్లేష్, సోమ మహేష్, బింగి మహేష్ గౌడ్, బంటి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామంతాపూర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

* జనప్రియ అపార్ట్మెంట్లో ఓటరు నమోదుపై అవగాహన కల్పించిన బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు



రామంతాపూర్, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):రాబోయే మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు కోరారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ జనప్రియ అపార్ట్‌మెంట్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గంధం నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టభద్రులందరూ ఫారం--18 ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో విలువైనదని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేయాలని కోరారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాబానగర్, దుర్గానగర్, కమలాబాయి నగర్ లలో భూగర్భ డ్రైనేజీ సమస్యలను అధికారులతో కలిసి పరిశీలించిన బిఆర్ఎస్ నేత మేడల మల్లికార్జున గౌడ్

* సమస్యల పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటాం: వాటర్ వర్క్స్ డీజీఎం వేణు



నాచారం, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బాబానగర్, దుర్గానగర్, కమలాబాయి నగర్ కాలనీలలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వాటర్ వర్క్స్ డీజీఎం వేణు హామీ ఇచ్చారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వాటర్ వర్క్స్ డీజీఎం వేణుతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆయా కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలో ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ల సమస్యలు, మురుగునీటి పారుదలకు ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి కారణంగా స్థానికులు పడుతున్న అవస్థలను డీజీఎం వేణుకు వివరించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీజీఎం, సంబంధిత సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టి, అతి త్వరలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కాలనీలలో మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఈ సందర్భంగా మేడల మల్లికార్జున్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పొన్నాల మహేందర్, పొన్నాల మూర్తి, నయీమ్, హుస్సేన్, యాదగిరి, అబ్బాస్, కాజా భాయ్, రమేష్, హాఫిజ్, ఉమర్, ఖాసీం, సుక్కల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన.. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు

* రామ్‌లీలా మైదానంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గళమెత్తిన కాంగ్రెస్ నేతలు



ఉప్పల్, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):
ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించారు.
ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జనుంపల్లి వెంకటేశ్వరరెడ్డి, రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ తవిడ బోయిన గిరిబాబు, సీనియర్ నాయకుడు సుర్వి మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల కాపాడటం, ప్రతి పౌరుడి ఓటు హక్కు పవిత్రతను కాపాడటం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడమే ఈ నిరసన కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలను ప్రజాస్వామ్య వాదులంతా ఐక్యంగా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌ది ప్రజాస్వామ్య నిరసన కాదు.. రాజకీయ డ్రామా

* మల్లాపూర్ మాజీ కౌన్సిలర్, బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులు



మల్లాపూర్, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):ఓటర్ల జాబితా సవరణ అంశంపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులు విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమం కాదని, దేశాన్ని అరాచక పరిస్థితుల్లోకి నెట్టేందుకు పక్కా ప్రణాళికతో సాగిస్తున్న రాజకీయ డ్రామా అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్రంగా మండిపడ్డారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ బద్ధమైన కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారమే ఓటర్ల జాబితా సవరణ జరుగుతోందని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితాలో మరణించిన వ్యక్తుల పేర్లు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లు, బోగస్ ఓట్లను తొలగించి జాబితాను ప్రక్షాళన చేయడమే ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని కేశవరం ఆంజనేయులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఆందోళన చెందుతోందని ప్రశ్నించారు.
ఓటర్ల జాబితాను పారదర్శకంగా, తప్పులు లేని విధంగా రూపొందించే ప్రక్రియకు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని ఆయన సూచించారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు

* ముఖ్యఅతిథిగా హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
* ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పిర్జాదిగూడలో గ్రామ పెద్దలు బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, పిర్జాదిగూడ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఊరికి బొడ్రాయి రక్షణ కవచం లాంటిదని, గ్రామ దేవతల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఎలాంటి విపత్తులు రాకుండా, పంటలు బాగా పండి ప్రజలంతా సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఇంతటి ఆధ్యాత్మిక వేడుకను ఎంతో వైభవంగా, ఐక్యతతో నిర్వహించిన పిర్జాదిగూడ గ్రామ పెద్దలను, బొడ్రాయి నిర్వహణ కమిటీ సభ్యులను ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

* ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ పట్టభద్రులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ విజ్ఞప్తి



చిల్కానగర్, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ పరిధి బీరప్పగడ్డలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, కాలనీ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాలనీలోని పలువురు పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియకు 2026 నవంబర్ 6వ తేదీ చివరి గడువు అని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా ఫారం-18 ద్వారా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. గతంలో పట్టభద్రుల ఓటర్లుగా నమోదైన వారు సైతం ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.అర్హత కలిగిన ఏ ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.పట్టభద్రుల ఓటు కేవలం ఎన్నికలకే పరిమితం కాదని, విద్యావంతుల ఆలోచనలు, యువత ఆకాంక్షలు, నిరుద్యోగ సమస్యలు, విద్యారంగ అభివృద్ధి వంటి కీలక అంశాలకు ప్రాధాన్యత కల్పించే ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వివరించారు. విద్య, ఉపాధి, నిరుద్యోగ సమస్యలు, యువతకు అవకాశాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను ప్రజాస్వామ్యబద్ధంగా వ్యక్తపరిచేందుకు ఓటు హక్కు ఒక ముఖ్యమైన సాధనమని అన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని కోరారు. “మీ ఓటు మీ హక్కు. మీ గొంతుకకు గుర్తింపు. ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యానికి ఓటు ప్రతీక. ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలి” అని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలాజీ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి ఓంకార్ సింగ్, కమిటీ సభ్యులు శంకర్, పీజీ వెంకటేశ్వర, శర్బయ్య, జగదీశ్వర్ రెడ్డి, కె. శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా మహాపాదయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలి



* కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలి: పోతగాని గోపాల్ గౌడ్

నాచారం, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో హైదరాబాద్లో నిర్వహించనున్న మహాపాదయాత్రలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు, జాతీయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీజేపీ నాయకుడు పోతగాని గోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు .దేశంలోని 140 కోట్ల ప్రజల తీర్పుకు విరు ద్ధంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరి స్తున్నా యని, విదేశీ శక్తుల సహకారంతో దేశంలో అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలపై జరుగు తున్న దాడులను నిరసిస్తూ ప్రజాస్వామ్య పరి రక్షణ కోసం ఈ మహాపాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీ వన్ రామ్ విగ్రహం నుంచి మొజాంజాహీ మార్కెట్ చౌరస్తా వరకు ఈ మహాపాదయాత్ర కొనసాగనున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జాతీయవాదులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ వ్యవస్థల గౌరవం, దేశ ఐక్యతకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా మహాపాదయాత్రలో భాగస్వాములు కావాలని పోతగాని గోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం

* దాతృతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80 మంది రక్తదానం
* రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానం: ఉప్పల్ సీఐ రామలింగారెడ్డి



ఉప్పల్, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):భారత ఐక్యతకు ప్రతీక, ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని దాతృతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్లో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. సేవాభారతి, డాక్టర్ హెగ్డేవార్ బ్లడ్ సెంటర్ సంయుక్త సహకారంతో ఉప్పల్ లోని సాగర్ గ్రామాల స్కూల్లో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని, యువతతో పాటు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్య తగా భావించి రక్తదానానికి ముందుకు రావాలని పిలుపుని చ్చారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ సమైక్యత, సమగ్రత కోసం చేసిన విశేష కృషిని, ఆయన సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. యువత, పెద్దలు, పలువురు ప్రముఖులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సుమారు 80 మంది రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు, సహకారం అందించిన సేవాభారతి, డాక్టర్ హెగ్డేవార్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులకు, ముఖ్య అతిథి రామలింగారెడ్డికి దాతృతా ఫౌండేషన్ అధ్యక్షుడు నామా శ్రావణ్, ఆకుల రుషికేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఇలాంటి సేవా
కార్యక్రమాలను భవిష్యత్తులోనూ
కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో 'ఓటు బచావో

* దేశ్ బచావో' సభలో పాల్గొన్న బండి రమేష్.
* కూకట్‌పల్లి నుంచి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



నమస్తే హైదరాబాద్, నవంబర్ 1(కూకట్ పల్లి): ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ, ఐ ఎన్ డి ఐ ఏ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటు బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభకు టిపిసిసి ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నాయకత్వంలో కూకట్‌పల్లి నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లి ఉత్సాహంగా పాల్గొన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వంలో, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ తో పాటు పలువురు ముఖ్య నాయకుల సమక్షంలో జరిగిన ఈ సభలో కూకట్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు 'ఓటు చోరీని అడ్డుకుందాం -- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం', 'ఓటు బచావో -- దేశ్ బచావో' అంటూ నినాదాలు చేస్తూ తమ సంఘీభావాన్ని చాటుకున్నాయి. పార్టీ అధిష్ఠానం పిలుపునకు స్పందించి భారీ సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి తమ మద్దతును ప్రకటించాయి.

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి



* ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
* కొనాయిపల్లిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్):రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకా కుండా చూడాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులకు సూచించారు. దౌల్తాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకునేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పార దర్శకంగా, సజావుగా సాగేలా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ హాస్టళ్లలో సమస్యల తిష్ట.. విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోరా

* పప్పు, కోడిగుడ్ల నాణ్యత నుంచి యూనిఫామ్‌ల వరకు అన్నింటా నిర్లక్ష్యం
* 10 నెలలుగా ట్యూటర్లకు జీతాలు లేవు.. ఆగస్టు నుంచి డైట్ బిల్లులు పెండింగ్
* సిద్దిపేటపై వివక్ష చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
* హాస్టల్స్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్):బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందించిన బీసీ సంక్షేమ హాస్టళ్లు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. హాస్టళ్లలో విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదని, డైట్ బిల్లులు, అద్దెలు, ట్యూటర్ల జీతాలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వార్డెన్లు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ హాస్టళ్ల సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో, వార్డెన్లతో హాస్టళ్లలోని సమస్యలు, సరుకుల సరఫరా, భోజనం, విద్యార్థులకు అందాల్సిన సదుపాయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో జిల్లా, పాఠశాల స్థాయిలో సరుకులు కొనుగోలు చేసే విధానం ఉండేదని, ప్రస్తుతం కేంద్ర పద్ధతిలో సరఫరా చేస్తున్న సరుకుల నాణ్యత సరిగా లేదని అన్నారు. నూనె, కారం, బిస్కెట్లు మినహా మిగతా సరుకులకు కనీసం గడువు తేదీ, నాణ్యత గుర్తులు కూడా ఉండటం లేదని ఆరోపించారు. గతంలో నాణ్యమైన కందిపప్పు ఇచ్చేవారని, ప్రస్తుతం ఇస్తున్న పప్పు సరిగా ఉడకడం లేదని, చిన్న సైజు కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారని విమర్శించారు. మాంసం సరఫరాలోనూ నాణ్యత పాటించడం లేదని అన్నారు. నవంబర్ నెల ప్రారంభమైనా హాస్టళ్లకు సరుకులు చేరకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. సరుకుల కోసం వార్డెన్లు ఇండెంట్ పెట్టినా స్పందన లేదని, కాంట్రాక్టర్లు ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లకు ఆగస్టు నుంచి, పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లకు సెప్టెంబర్ నుంచి భోజన బిల్లులు విడుదల కావడం లేదని తెలిపారు. గ్యాస్, పాలు, పెరుగు, పండ్లు కొనుగోలు చేయడానికి నిధులు లేక వార్డెన్లు కిరాణా దుకాణాల్లో అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రస్తుత భోజన ఛార్జీలు సరిపోవడం లేదని, వెంటనే మెస్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

● యూనిఫామ్‌లు, బూట్లు అందని విద్యార్థులు

విద్యా సంవత్సరం సగం పూర్తయినా విద్యార్థులకు పూర్తి స్థాయిలో యూనిఫామ్‌లు అందలేదని హరీశ్ రావు అన్నారు. కొన్ని హాస్టళ్లలో ఒక్క జత, మరికొన్ని చోట్ల రెండు జతలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన దుస్తుల కొలతలు సరిగా లేకపోవడంతో విద్యార్థులు తమకు వచ్చే వ్యక్తిగత అవసరాల డబ్బులతో బయట కుట్టించుకోవాల్సి వస్తోందన్నారు. నైట్ డ్రెస్‌లు, నల్ల బూట్లు కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అందలేదని విమర్శించారు.

● ట్యూటర్ల జీతాలు, హాస్టల్ అద్దెలు పెండింగ్

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా పాఠాలు చెప్పే హాస్టల్ ట్యూటర్లకు ఆరు నుంచి పది నెలలుగా జీతాలు అందడం లేదని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోందన్నారు. వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ భవనాల అద్దెలు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, సిద్దిపేట బాలికల కళాశాల హాస్టల్‌కు సంబంధించి సుమారు రూ.10 లక్షల అద్దె బకాయి ఉందని పేర్కొన్నారు. కొన్ని హాస్టళ్లకు 14 నెలలుగా అద్దెలు చెల్లించలేదని తెలిపారు.

● నిధుల కేటాయింపులో సిద్దిపేటకు అన్యాయం

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సొంత జిల్లా అయిన సిద్దిపేటలోనే హాస్టళ్ల నిర్వహణకు తగిన నిధులు కేటాయించడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. ఇతర జిల్లాల్లో పాఠశాల, ప్రీ-మెట్రిక్ హాస్టళ్ల నిర్వహణకు రూ.40 వేలు ఇస్తుంటే సిద్దిపేటకు మాత్రం రూ.10 వేలు మాత్రమే కేటాయిస్తున్నారని అన్నారు. పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లకు కూడా ఇతర జిల్లాలతో పోలిస్తే తక్కువ నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్టల్ విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ కోసం జిల్లాకు రూ.15 కోట్లు విడుదలయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది రూ.9.55 కోట్లు, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం రూ.4 కోట్లు మాత్రమే విడుదల చేసిందని తెలిపారు. డే స్కాలర్ విద్యార్థుల ఉపకార వేతనాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

● ఖాళీలు భర్తీ చేయాలి.. మరమ్మతులు చేపట్టాలి

బీసీ బాలికల హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే భర్తీ చేయాలని హరీశ్ రావు సూచించారు. పేద విద్యార్థులకు హాస్టళ్లలో ప్రవేశాలు కల్పించడం ద్వారా వారికి విద్యతో పాటు భోజన సదుపాయం అందుతుందని అన్నారు. హాస్టళ్లలో డ్రైనేజీ, మరుగుదొడ్లు, విద్యుత్ సమస్యలు, ప్రహరీ గోడల సమస్యలను వార్డెన్లు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అవసరమైన మరమ్మతుల ప్రతిపాదనలు వెంటనే పంపించాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్లకు అవసరమైన నిధులు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సరైన దుస్తులు, మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులు, హాస్టల్ వార్డెన్లు, సలహా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీ ఆరోపణలపై ఢిల్లీలో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ



* సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతల డిమాండ్
* చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్): ఓటు చోరీ ఆరోపణలు, ఎన్నికల వ్యవస్థలో పార దర్శకత అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములయ్యారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఆదివారం రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ ర్యాలీకి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఈ ర్యాలీలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఓటు హక్కుల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన ర్యాలీలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్వర్గీయ అనంతుల మదన్‌మోహన్ సేవలు చిరస్మరణీయం

* అభివృద్ధి, ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శం
* అభయజ్యోతి కేంద్రంలో అన్నదానం, పండ్ల పంపిణీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్): స్వర్గీయ మాజీ మంత్రి అనంతుల మదన్‌మోహన్ 22వ వర్ధంతిని పురస్కరించుకుని సిద్దిపేట పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. మార్క సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అభయజ్యోతి మానసిక వికలాంగుల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతుల మదన్‌మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడంతో పాటు కేంద్రంలోని వారికి అన్న దానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి దాస అంజయ్య, రాహుల్ గౌడ్, సురేష్, అనిల్ నేత, దుర్గాప్రసాద్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభయజ్యోతి కేంద్రం ప్రిన్సిపాల్ జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మార్క సతీష్ కుమార్, దాస అంజయ్య మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధిలో స్వర్గీయ అనంతుల మదన్‌మోహన్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు నేటికీ ప్రజల కళ్లముందు కనిపిస్తున్నాయని అన్నారు. సిద్దిపేటలో వంద పడకల ఆసుపత్రితో పాటు నంగునూరు, నారాయణరావుపేట ప్రాంతాల్లో ఆసుపత్రుల ఏర్పాటుకు కృషి చేశారని గుర్తు చేశారు. తాగునీటి సౌకర్యం, రహదారులు, పాఠశాల భవనాల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల కోసం చేపట్టారని కొనియాడారు. సిద్దిపేట డిగ్రీ కళాశాలలో పీజీ కేంద్రం ఏర్పాటు కోసం, ఇరుకోడు గ్రామం సమీపంలో 99 ఎకరాల విస్తీర్ణంలో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆయన అప్పట్లోనే ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతకు అండగా నిలిచి సుమారు 12 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో సహకరించారని పేర్కొన్నారు. ఐదుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై పలు మంత్రి పదవులు చేపట్టిన అనంతుల మదన్‌మోహన్, 1969 నాటి తొలి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యమానికి నాయకత్వం వహించారని వారు గుర్తు చేశారు. ప్రజా సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. మదన్‌మోహన్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొంటూ, ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడు బక్కి స్వామి రాజుకు మాజీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య పరామర్శ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్): అక్బర్‌పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన బక్కి స్వామి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెం కటయ్య ఆదివారం ఆసుపత్రికి వెళ్లి స్వామి రా జును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ యన ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. స్వామి రాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచి ంచారు. ప్రమాదం కారణంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్న బాధితుడికి తగిన వైద్య సహాయం అందించాలని కోరారు. ఈ పరామర్శ కార్యక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మండల కుమార్, భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గంతో పాటు సామాజిక సేవకు చిన్న జీయర్ స్వామి పెద్దపీట



* వసుధైక కుటుంబ సాధనే చిన్న జీయర్ స్వామి ఆశయం
* దేవనాథ జీయర్ స్వామి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్): భక్తి మార్గాన్ని ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవా దృక్పథంతో సమన్వయం చేస్తూ శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నారని శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో ఆదివారం శ్రీ వైష్ణవ ఆగమ సేవా సమితి ఆధ్వర్యంలో చిన్న జీయర్ స్వామి వారి 70వ సప్తతి తిరునక్షత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి భక్తులకు మంగళాశాసనాలు అందించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న జీయర్ స్వామి వారు ఆకాంక్షిస్తున్న వసుధైక కుటుంబ సాధనే లక్ష్యంగా శ్రీ వైష్ణవ ఆగమ సేవా సమితి, వికాస తరంగిణి సంస్థలు వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతున్నాయని వివరించారు. ఆధ్యాత్మికతతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమానికి కృషి చేయడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. చిన్న జీయర్ స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మహిళలను మాతృమూర్తులుగా భావించి గౌరవ సూచకంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భక్తి అనేది కేవలం ఆరాధనకే పరిమితం కాకుండా పేదలకు చేయూతనివ్వడం, సమాజానికి సేవ చేయడం ద్వారా సార్థకమవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న చిన్న జీయర్ స్వామి జన్మదిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేవనాథ జీయర్ స్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ ఆగమ సేవా సమితి సభ్యులు రంగాచార్య, రామకృష్ణమాచార్య, యా దగిరి ఆచార్య, కిషోర్ ఆచార్య, శ్రీధరాచార్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

హత్యకు గురైన రేణుక కుటుంబానికి అండగా మాజీ చైర్మన్ బక్కి వెంకటయ్య

★ రేణుక భర్తకు దుబ్బాక ఐటీఐ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ అటెండర్ ఉద్యోగం కల్పించేందుకు చొరవ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్): హత్యకు గురైన కుంట రేణుక కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అండగా నిలిచారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బాధిత కుటుంబానికి జీవనాధారం కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన కుంట రేణుక హత్యకు గురికావడంతో ఆమె కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ముఖ్యంగా



ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితిని గుర్తించిన బక్కి వెంకటయ్య బాధిత కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.

ఈ క్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి, రేణుక భర్తకు దుబ్బాక ఐటీఐ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ విధానంలో అటెండర్ ఉద్యోగం లభించేలా కృషి చేశారు. దీంతో కుటుంబానికి స్థిరమైన జీవనోపాధి లభించడంతో పాటు ఇద్దరు చిన్నారుల పోషణ, చదువులు, భవిష్యత్తుకు కొంత భరోసా కలగనుంది. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి జీవనాధారం కల్పించేందుకు సహకరించిన బక్కి వెంకటయ్యకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్టాన్ని గుర్తించి ఆదుకున్న ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక, భూంపల్లి గ్రామ సర్పంచ్ జన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమ నేత చెట్టబోయిన యాదగిరి కన్నుమూత

★ ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించిన యూనియన్ నాయకులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట రైస్ అండ్ పారా బాయిల్డ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చెట్టబోయిన యాదగిరి అనారోగ్యంతో శనివారం రాత్రి కన్నుమూశారు. ఆది వారం సిద్దిపేటలోని హనుమాన్ నగర్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భూమన్న, హమాలీ సంఘం అధ్యక్షుడు డి. మల్లికార్జున్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ తదితరులు యాదగిరి పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చెట్టబోయిన యాదగిరి గత రెండు



దశాబ్దాలుగా జిల్లాలో కార్మిక సంఘం నాయకుడిగా పనిచేస్తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) అనుబంధ సంస్థ అయిన రైస్ అండ్ పారా బాయిల్డ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ న్యూడెమోక్రసీ పార్టీ తరఫున జిల్లాలో జరిగిన పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ముఖ్యంగా మిల్లుల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం అనేక ఉద్య మాలు, పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. యాదగిరి మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటని, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని నాయకులు పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గయ్య, ఉపాధ్యక్షులు బలిజ చంద్రం, జయరాజ్, కోశాధికారి కొత్తపల్లి కనకయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

ముఖానికి ఐస్ మసాజ్ చేయడం మేలు చేస్తుందా, డ్యామేజ్ చేస్తుందా తెలుసుకోండి!

స్కిన్ కేర్ కోసం ఖరీదైన క్రీములు, సీరమ్‌లు వాడాల్సిన అవసరం లేదని.. ఇంట్లోనే దొరికే ఐస్‌తో ముఖానికి మెరుపు తీసుకురావచ్చని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. రోజూ ఉదయాన్నే ముఖంపై ఐస్ ముక్కతో మసాజ్ చేస్తే చర్మం బిగుతుగా మారుతుందని, పెద్దగా కనిపించే పోర్స్ చిన్నవవుతాయని చెబుతున్నారు. ఐస్ మసాజ్ అందరికీ సరిపోతుందా? అతిగా, నేరుగా ఐస్ రుద్దుకుంటే చర్మానికి ఏమైనా నష్టం జరుగుతుందా? ఈ విషయాలపై చర్మ నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.ముఖానికి ఐస్ రుద్దుకుంటే చర్మం మెరుస్తుందని, ముఖంపై రంధ్రాలు చిన్నవవుతాయని సోషల్ మీడియాలో ఎన్నో వీడియోలు కనిపిస్తుంటాయి. ఉదయం నిద్రలేచిన వెంటనే ముఖానికి ఐస్ మసాజ్ చేస్తే చర్మం తాజాగా కనిపిస్తుందని చాలామంది ఈ పద్ధతిని ఫాలో అవుతున్నారు. ముఖ్యంగా ముఖంపై వాపు తగ్గించుకోవడానికి ఉపయపోగపడుతుందని పేర్కొంది. అలాగే చర్మానికి ఇన్‌స్టంట్ గ్లో తీసుకురావడానికి ఐస్ ఉపయోగపడుతుందని కూడా నమ్ముతారు.అయితే ఇందులో ఎంతవరకు నిజం ఉంది? ఐస్ నిజంగానే ముఖంపై పోర్స్ సైజ్‌ను తగ్గిస్తుందా? లేక కొద్దిసేపు మాత్రమే చర్మం తాజాగా కనిపించేలా చేస్తుందా? చర్మానికి హాని చేస్తుందా? అనే దానిపై నిపుణులు కీలక విషయాలు తెలిపారు. ఐస్ క్యూబ్స్ మాసాజ్ చేస్తే.. కలిగే ప్రయోజనాలు, వాస్తవాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.ఐస్ రుద్దుకుంటే పోర్స్ చిన్నవవుతాయా?ముఖంపై కనిపించే చిన్న చిన్న రంధ్రాలను పోర్స్ అంటారు. వీటి ద్వారా చర్మంలోని ఆయిల్స్ బయటకు వస్తాయి. అయితే ముఖానికి ఐస్ మసాజ్ చేస్తే.. ఈ రంధ్రాల పరిమాణం శాశ్వతంగా తగ్గిపోదు. చల్లదనం కారణంగా చర్మంపై ఉండే రక్తనాళాలు కొంతసేపు కుంచించుకుపోతాయి. దీంతో ముఖం కాస్త బిగుతుగా, స్మూత్‌గా కనిపిస్తుంది. కానీ ఇది టెంపరరీ ఎఫెక్ట్ మాత్రమే. చర్మం సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత మళ్లీ పాత స్థితికి వచ్చేస్తుంది. కాబట్టి ఐస్ రుద్దుకుంటే పోర్స్ పూర్తిగా మూసుకుపోతాయని అనుకోవడం అపోహ మాత్రమే.అసలు ముఖంపై పోర్స్ ఎందుకు పెద్దగా కనిపిస్తాయి?ముఖంపై రంధ్రాలు ఎంత స్పష్టంగా కనిపిస్తాయనేది చాలా కారణాలపై డిపెండ్ అయ్యి ఉంటుంది. ముఖ్యంగా జన్యుపరమైన కారణాలు, స్కిన్ టైప్, వయసు, చర్మంలో నూనె ఉత్పత్తి



వంటివి ప్రభావం చూపుతాయి. ఆయిలీ స్కిన్ ఉన్నవారిలో నూనె ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది.
దీనికి చనిపోయిన చర్మ కణాలు కూడా తోడైతే పోర్స్ మరింత పెద్దగా కనిపిస్తాయి. అలాగే వయసు పెరిగేకొద్దీ చర్మంలో కొల్లాజెన్, ఎలాస్టిసిటీ తగ్గుతాయి. దీంతో రంధ్రాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. ఎండలో ఎక్కువసేపు ఉన్న కూడా.. స్కిన్ డ్యామేజ్ అయ్యి ఈ సమస్య పెరగవచ్చు. అందుకే పోర్స్ సమస్యకు.. ఐస్ ఒక్కటే పరిష్కారం కాదు.
ఇన్‌స్టెంట్ గ్లో వెనుక ఉన్న అసలు రహస్యంఉదయాన్నే నిద్రలేచిన వెంటనే ముఖంపై ఐస్ క్యూబ్ రుద్దితే చర్మం కాంతివంతంగా కనిపించడం మనం గమనించవచ్చు. దీనికి ప్రధాన కారణం రక్త ప్రసరణ పెరగడమే. ఐస్ ముక్కలోని చల్లదనానికి ముఖంలోని రక్తనాళాలు యాక్టివ్ అయ్యే.. చర్మానికి ఇన్‌స్టెంట్ గ్లో ఇస్తాయి. అలాగే ముఖంపై ఉన్న వాపు, ముఖ్యంగా కళ్ళ కింద ఉండే ఉబ్బరం తగ్గడానికి ఐస్ మసాజ్ బాగా సహాయపడుతుంది. అయితే ఈ గ్లో కేవలం తాత్కాలికం మాత్రమేనని గుర్తుంచుకోవాలి.ముఖానికి ఐస్ రుద్దుకుంటే కలిగే ప్రయోజనాలు?ఐస్ చర్మాన్ని తాకినప్పుడు చల్లదనం కారణంగా పైపొరలోని రక్తనాళాలు తాత్కాలికంగా కుంచించుకుపోతాయి. దీంతో ముఖంపై స్వల్పంగా ఉండే వాపు తగ్గినట్లు కనిపిస్తుంది. ముఖ్యంగా ఉదయం నిద్రలేచినప్పుడు కళ్ల చుట్టూ, ముఖంపై కనిపించే ఫ్లఫీనెస్ కొంత తగ్గుతుంది. చర్మం తాజాగా, బిగుతుగా కనిపిస్తుంది.కొన్ని సందర్భాల్లో చల్లదనం వల్ల చర్మంపై ఉండే అసౌకర్యం, మంట వంటి భావనలు కూడా కొద్దిసేపు తగ్గవచ్చు. అయితే ఈ ప్రభావాలు టెంపరరీ మాత్రమే. ఐస్ వల్ల చర్మం శాశ్వతంగా మెరుస్తుందని, పోర్స్ పరిమాణం మారుతుందని చెప్పడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు.నేరుగా ఐస్ రుద్దుకుంటే నష్టాలున్నాయా?
ముఖానికి ఐస్ ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా ఐస్‌ను నేరుగా చర్మంపై ఎక్కువసేపు రుద్దడం మంచిది కాదు. చల్లదనం ఎక్కువగా ఉంటే చర్మం పొడిబారడం, చికాకు, ఎర్రదనం వంటి సమస్యలు రావచ్చు. మరీ ఎక్కువసేపు చల్లదనానికి చర్మం గురైతే.. చర్మ రక్షణ పొర దెబ్బతినే ప్రమాదం కూడా ఉంటుంది. సెన్సిటివ్ స్కిన్, రోసేసియా వంటి సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. వీరిలో చల్లదనం వల్ల ఎర్రదనం, అసౌకర్యం పెరిగే అవకాశం ఉంది.
ఐస్ వాడేప్పుడు ఈ జాగ్రత్తలు పాటించండిమీరు ముఖానికి ఐస్ మసాజ్ చేసుకోవాలనుకుంటే కొన్ని జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి. ఎప్పుడూ కూడా ఐస్ క్యూబ్స్‌ను నేరుగా ముఖంపై రుద్దకండి. దాన్ని ఒక శుభ్రమైన కాటన్ వస్త్రంలో చుట్టి మాత్రమే ముఖంపై సున్నితంగా మసాజ్ చేయాలి. రోజూ గంటల తరబడి ఐస్ వాడటం మంచిది కాదు. వారానికి ఒకటి, రెండు సార్లు, కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే దీన్ని పాటించాలి. ముఖంపై మొటిమలు, గాయాలు, ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు అసలు ఐస్ మసాజ్ చేయకూడదు.అన్నం అడుగున మాడిపోకుండా మల్లెపువ్వులా పొడిపొడిగా రావడానికి సింపుల్ చిట్కాలు!ఇది చదివారా:అన్నం అడుగున మాడిపోకుండా మల్లెపువ్వులా పొడిపొడిగా రావడానికి సింపుల్ చిట్కాలు!
హెల్తీ స్కిన్ కోసం ఈ జాగ్రత్తలుకేవలం ఐస్ క్యూబ్స్‌తోనే చర్మం శాశ్వతంగా మెరిసిపోతుంది అనుకోవడం అపోహ మాత్రమే. ఆరోగ్యకరమైన, సహజమైన కాంతివంతమైన చర్మం సొంతం కావాలంటే సరైన జీవనశైలి చాలా ముఖ్యం. రోజూ తగినన్ని నీరు తాగడం, పండ్లు, కూరగాయలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలి. కనీసం 7-8 గంటల ప్రశాంతమైన నిద్ర ఉండటం చాలా అవసరం. అలాగే మీ చర్మ తత్వానికి సరిపోయే మంచి క్లెన్సర్, సన్‌స్క్రీన్, మాయిశ్చరైజర్‌ను క్రమం తప్పకుండా వాడితే మీ చర్మాన్ని యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియ జేశాము. వీటిని పాటించే
ముందు నిపుణుల సలహా తీసుకోండి.

స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ కొనే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లేబుల్స్ వెనుక ఉన్న వాస్తవాలు ఏమిటంటే?

ముఖం మెరుస్తూ కనిపించాలని, మొటిమలు తగ్గాలని, చర్మంపై మచ్చలు పోవాలని రకరకాల స్కిన్‌కేర్ ప్రొడక్ట్స్ వాడుతుంటారు. అయితే మార్కెట్‌లోకి వెళ్లి ఏదైనా క్రీమ్ లేదా సీరమ్ కొనాలంటే దాని ప్యాకెట్‌పై ఉన్న లేబుల్స్ కూడా చూస్తుంటారు. ముఖ్యంగా 'డెర్మటాలజికల్లీ టెస్టెడ్', 'డెర్మటాలజిస్ట్ రికమెండెడ్', 'సెన్సిటివ్ స్కిన్‌కు సూట్ అవుతుంది' వంటి పదాలు చూసి ఎట్రాక్ట్ అవుతుంటారు. అసలు ఈ లేబుల్స్ ఏమిటి? మరి స్కిన్‌కేర్ ప్రొడక్ట్ కొనేముందు ప్యాకెట్‌పై కనిపించే లేబుల్స్‌ను ఎలా అర్థం చేసుకోవాలో తెలుసుకుందాం.స్కిన్‌కేర్ ప్రొడక్ట్స్ కొనేటప్పుడు ప్యాకెట్‌పై కనిపించే కొన్ని పదాలు మనల్ని వెంటనే ఆకర్షిస్తాయి. ఫేస్ వాష్‌లు, మాయిశ్చరైజర్లు, సీరమ్స్, సన్‌స్క్రీన్స్, క్రీమ్స్‌పై 'డెర్మటాలజికల్లీ టెస్టెడ్', 'డెర్మటాలజిస్ట్ రికమెండెడ్', 'హైపోఅలెర్జెనిక్', 'సెన్సిటివ్ స్కిన్‌కు సూట్ అవుతుంది' వంటి క్లెయిమ్స్ కనిపిస్తే ఆ ప్రొడక్ట్ పూర్తిగా సేఫ్ అని చాలామంది అనుకుంటారు. కానీ లేబుల్‌పై ఇలాంటి పదాలు ఉండటం మాత్రమే ఆ ప్రొడక్ట్ అందరికీ సరిపోతుందని అర్థం కాదు.ముఖ్యంగా 'డెర్మటాలజికల్లీ టెస్టెడ్' అంటే ఏమిటో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇది ఒక ప్రొడక్ట్ పూర్తిగా సేఫ్ అని, ప్రతి ఒక్కరి చర్మానికి పనిచేస్తుందని గ్యారెంటీ ఇవ్వదు.



మరి ఈ పదానికి అసలు అర్థం ఏంటి, బ్యూటీ ప్రొడక్ట్స్ కొనేముందు లేబుల్స్‌తో సహా అన్నీ అంశాలను పరిశీలించాలని జీజవీఎ అధ్యయనం పేర్కొంది. ఈ నేపథ్యంలో లేబుల్స్ వెనుక దాగున్న అసలు రహస్యం గురించి వివరంగా తెలుసుకుందాం.

డెర్మటాలజికల్లీ టెస్టెడ్ అంటే ఏంటి?చాలామంది ఈ లేబుల్ చూడగానే ఆ ప్రొడక్ట్స్‌ను డాక్టర్, నిపుణులు పూర్తిగా పరీక్షించి, ఇది వంద శాతం సేఫ్ అని సర్టిఫై చేశారని భావిస్తారు. కానీ వాస్తవంలో దీని అర్థం అది కాదు. ఒక స్కిన్‌కేర్ ప్రొడక్ట్స్‌ను చర్మంపై వాడినప్పుడు అది ఎలా రియాక్ట్ అవుతుందో తెలుసుకోవడానికి డెర్మటాలజిస్టుల పర్యవేక్షణలో, ఒక ల్యాబ్‌లో కొంతమంది వ్యక్తుల చర్మంపై పరీక్షలు చేయడాన్ని 'డెర్మటాలజికల్లీ టెస్టెడ్' అని చెబుతారు. ముఖ్యంగా ఆ ప్రొడక్ట్ వల్ల చర్మంలో ఇరిటేషన్ వంటి సమస్యలు వస్తున్నాయా లేదా అనేది పరీక్షించవచ్చు.అయితే ఈ టెస్టింగ్ విధానం అన్ని ప్రొడక్ట్స్‌కు ఒకేలా ఉండదు. ఎంతమందిపై పరీక్షించారు, ఎంతకాలం పరీక్షించారు, ఎలాంటి పరిస్థితుల్లో పరీక్షించారు, ఏ అంశాలను పరిశీలించారు వంటి విషయాలు మారవచ్చు. అందుకే ప్యాకెట్‌పై 'డెర్మటాలజికల్లీ టెస్టెడ్' అని ఉందని చూసి ఆ ప్రొడక్ట్ డెర్మటాలజికల్లీ టెస్టెడ్.. క్లినికల్లీ ప్రూవెన్ ఒకటేనా?స్కిన్‌కేర్ ప్రొడక్ట్స్‌పై 'డెర్మటాలజికల్లీ టెస్టెడ్', 'క్లినికల్లీ ప్రూవెన్' అనే పదాలు కనిపిస్తుంటాయి. చాలామంది ఈ రెండింటికీ ఒకటే అర్థం అనుకుంటారు. కానీ వీటి మధ్య తేడా ఉంది. 'డెర్మటాలజికల్లీ టెస్టెడ్' అంటే ఆ ప్రొడక్ట్స్‌ను చర్మంపై ఉపయోగించి ఎలాంటి రియాక్షన్స్ వస్తున్నాయో పరీక్షించినట్లు. అదే 'క్లినికల్లీ ప్రూవెన్' అంటే ఆ ప్రొడక్ట్ పనిచేస్తుందని చెబుతున్న బెనిఫిట్‌కు క్లినికల్ పరీక్షల ఆధారాలు ఉన్నాయని అర్థం.ఉదాహరణకు ఒక క్రీమ్ తీసుకుంటే.. దానిని చర్మంపై ఉపయోగించినప్పుడు మంట, దురద, ఎర్రబడటం వంటి సమస్యలు వస్తున్నాయా. లేదా అనేది పరీక్షించి ఉండొచ్చు. ఇది డెర్మటాలజికల్ టెస్టింగ్‌కు సంబంధించిన విషయం.

రైస్2026 అవార్డ్ అందుకున్న దేవిక

జూబ్లిహిల్స్ (నమస్తే హైదరాబాద్): జుబ్లిహిల్స్ ప్రసాద్ లాబ్స్ లో శ్రీనివాస్ గౌడ్, మురళి కుమార్, జనార్దన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆదివారం ఎర్పాటు చేసిన రైస్ అవార్డ్స్ 2026 ఫంక్షన్ కు సిని హీరో సుమన్ గారు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ రంగం లో ప్రత్యేక గుర్తింపు పొందిన కె దేవిక గారు సుమన్ గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు.



వెన్ను నొప్పికి అసలు కారణాలు ఏమిటి.. ఎలాంటి జాగ్రత్తలను పాటించాలి..



వెన్ను నొప్పి అనేది ఎముకలు, కీళ్ల వైద్యులు తరచూ పరిష్కరించే సమస్యల్లో ఒకటి. అయితే ఈ నొప్పికి కారణం అందరిలో ఒకేలా ఉండదు. వెన్నెముకలోని డిస్కులకు సంబంధించిన సమస్యలు, వయసు పెరిగే కొద్దీ వచ్చే మార్పులు, శారీరక శ్రమ లేదా క్రీడల సమయంలో కండరాలు పట్టేయడం, కండరాలు బలహీనంగా ఉండడం, సరైన భంగిమలో కూర్చోకపోవడం వంటి అనేక అంశాలు వెన్నునొప్పికి కారణం అవుతాయి. కొందరిలో ఒకటి కంటే ఎక్కువ కారణాలు కూడా కలిసి ఉండే వీలు ఉంటుంది .శరీరంలోని పొత్తికడుపు కండరాలు, వెన్ను కండరాలు, కటి ప్రాంతంలోని కండరాలు, శ్వాసకు తోడ్పడే డయాఫ్రాగమ్ వంటి కండరాల సమూహాన్ని కోర్ కండరాలు అంటారు. ఇవి వెన్నెముకకు ఆధారంగా నిలుస్తూ శరీరానికి స్థిరత్వాన్ని అందిస్తాయి. ఈ కండరాలు బలహీనంగా ఉన్నప్పుడు కూర్చున్న స్థానం నుంచి లేవడం, నేలపై ఉన్న వస్తువులను ఎత్తడం, శరీరాన్ని తిప్పడం, ఎక్కువసేపు కూర్చోవడం, నిలబడడం లేదా నడవడం వంటి సాధారణ పనులు కూడా ఇబ్బందిగా మారతాయి. ముఖ్యంగా ముందుకు వంగి వస్తువులను ఎత్తేటప్పుడు నొప్పి పెరిగే అవకాశం ఉంటుంది. కండరాల్లో తగినంత బలం, శక్తి లేకపోతే గాయాల ప్రమాదం కూడా పెరుగుతుంది.
వెన్ను నొప్పి ఎలా తగ్గుతుంది..వెన్ననొప్పికి అసలు కారణం ఏమిటో గుర్తించడం కొన్నిసార్లు వైద్య పరీక్షలు, స్కానింగ్ చేసిన తర్వాత కూడా కష్టంగా ఉంటుంది. ఎందుకంటే ఈ సమస్యకు ఒకటి కంటే ఎక్కువ కారణాలు ఉంటాయి. అయితే కోర్ కండరాలను బలోపేతం చేయడం వల్ల చాలామందిలో వెన్ననొప్పి తగ్గుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనికోసం వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, నొప్పి తీవ్రత, కండరాల బలాన్ని పరిశీలించి తగిన వ్యాయామ ప్రణాళిక రూపొందించుకోవాలి. మాడిఫైడ్ ప్లాంక్స్, బ్రిడ్జెస్, అబ్డామినల్ బ్రేసింగ్ వంటి వ్యాయామాలు కోర్ కండరాల బలాన్ని పెంచేందుకు ఉపయోగపడతాయి. అయితే ఏ వ్యాయామం చేయాలి, ఎంత తీవ్రతతో చేయాలి అనేది వ్యక్తి పరిస్థితిని బట్టి నిర్ణయించాలి.
జాగ్రత్తలు తప్పనిసరి..వ్యాయామాలతోపాటు కూర్చునే, నిలబడే భంగిమను సరిచేసుకోవడం కూడా ముఖ్యం. వస్తువులను ఎత్తేటప్పుడు సరైన పద్ధతిని పాటించడం, వెన్నుపై అనవసరమైన ఒత్తిడి పడకుండా చూసుకోవడం, రోజువారీ పనుల్లో అవసరమైన మార్పులు చేసుకోవడం వల్ల నొప్పిని నియంత్రించవచ్చు. కోర్ కండరాల బలహీనత ఒక్కటే వెన్ననొప్పికి కారణం కాదని గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్కరిలో నొప్పికి దారితీసే అంశాలు వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి వైద్య పరీక్షల ఆధారంగా కారణాన్ని గుర్తించి, తగిన వ్యాయామాలు, భంగిమలో మార్పులు, జాగ్రత్తలతో సమస్యను నిర్వహించుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

సోరియాసిస్ అంటే ఏమిటి.. ఎలా వస్తుంది.. లక్షణాలు ఎలా ఉంటాయి..?



చర్మంపై తరచూ దురద రావడం, పొడిబారడం, ఎర్రని మచ్చలు ఏర్పడడం, మందపాటి పొలుసుల్లా చర్మం ఊడిపోవడం వంటి లక్షణాలను చాలామంది సాధారణ చర్మ సమస్యలుగా భావిస్తుంటారు. కొందరు వీటిని ఎగ్జిమా లేదా చుండ్రుగా పొరబడుతూ సొంత వైద్యం చేసుకుంటారు. అయితే ఇవి సోరియాసిస్ అనే దీర్ఘకాలిక వాపు సంబంధిత చర్మ వ్యాధి లక్షణాలు కూడా అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది రోగనిరోధక వ్యవస్థలో వచ్చే మార్పుల వల్ల ఏర్పడే వ్యాధి. చర్మ కణాలు వేగంగా వృద్ధి చెందడం వల్ల చర్మంపై ఎర్రని మచ్చలు, మందపాటి పొలుసులు ఏర్పడతాయి. మోచేతులు, మోకాళ్లు, అరచేతులు, అరికాళ్లు, తల చర్మం, గోళ్లపై ఈ సమస్య కనిపించే అవకాశం ఉంటుంది. కొందరిలో కీళ్ల వాపు, నొప్పి వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. దీనికి పూర్తిస్థాయి శాశ్వత నివారణ లేనప్పటికీ సరైన చికిత్సతో లక్షణాలను
నియంత్రించుకోవచ్చు.లక్షణాలు ఎలా ఉంటాయి..సోరియాసిస్‌కు వంశపారంపర్య కారణాలు కూడా ఉండే వీలు ఉంటుంది. కుటుంబంలో దగ్గరి బంధువులకు ఈ సమస్య ఉంటే ఇతరులకు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. అయితే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా వస్తుందని కాదు. ఎగ్జిమా కూడా దురద, పొడిబారడం, చర్మంపై వాపు వంటి లక్షణాలను కలిగిస్తుంది. కానీ ఈ రెండు వ్యాధుల వెనుక కారణాలు, లక్షణాలు వేర్వేరుగా ఉంటాయి. ముఖ్యంగా తలపై సోరియాసిస్ వచ్చినప్పుడు చాలామంది దానిని సాధారణ చుండ్రుగా భావించి యాంటీ డాండ్రఫ్ షాంపూలు వాడుతుంటారు. అయినప్పటికీ సమస్య తగ్గకపోతే చర్మ వైద్యులను సంప్రదించాలి. గోళ్లు మందంగా మారడం, రంగు మారడం, కీళ్ల నొప్పులు, వాపు వంటి లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకూడదు. సోరియాసిస్‌తో బాధపడేవారిలో కొందరికి మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.
కారణాలు ఏమిటి..మానసిక ఒత్తిడి, ధూమపానం, మద్యపానం వంటివి సోరియాసిస్ లక్షణాలను మరింత తీవ్రం చేస్తాయి. అలాగే కొన్ని ఇన్ఫెక్షన్లు, చర్మానికి గాయాలు కావడం, చల్లని వాతావరణం, కొన్ని మందులు కూడా సమస్యను పెంచే అవకాశం ఉంటుంది. చర్మంపై మచ్చలు, దురద కారణంగా ఆత్మవిశ్వాసం తగ్గడం, నిద్రలేమి, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు ఎదురవుతాయి. మరోవైపు ఒత్తిడి పెరగడం వల్ల వ్యాధి లక్షణాలు మళ్లీ తీవ్రమవుతాయి. ఈ సమస్యను నియంత్రించుకోవడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ధూమపానానికి దూరంగా ఉండడం, మద్యపానాన్ని పరిమితం చేయడం అవసరం. చర్మం పొడిబారకుండా తరచూ మాయిశ్చరైజర్లు ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. సువాసనలు లేని మందపాటి క్రీములు, లేపనాలు చర్మంలోని తేమను కాపాడడానికి సహాయపడతాయి. స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ రాయడం, మృదువైన శుభ్రపరిచే ఉత్పత్తులను ఉపయోగించడం మంచిది. వేడినీటితో స్నానం చేయడం, చర్మాన్ని గట్టిగా రుద్దడం, కఠినమైన సబ్బులు వాడడం మానుకోవాలి.ఎలాంటి జాగ్రత్తలను పాటించాలి..సోరియాసిస్ లక్షణాలు ఉన్నవారు సొంతంగా ఇంటి చిట్కాలు ప్రయత్నించడం లేదా వైద్యుల సలహా లేకుండా మందులు, ముఖ్యంగా స్టెరాయిడ్ క్రీములు ఉపయోగించడం మంచిది కాదు. చర్మానికి చికాకు కలిగించే ఫేషియల్స్, కెమికల్ పీల్స్, బ్లీచింగ్, గట్టిగా స్క్రబ్ చేయడం వంటి సౌందర్య చికిత్సలకు దూరంగా ఉండాలి. గోళ్లను శుభ్రం చేసుకునేటప్పుడు వాటి చుట్టూ ఉన్న చర్మాన్ని గట్టిగా కత్తిరించడం లేదా వెనక్కి నెట్టడం కూడా నివారించాలి. మచ్చలు పదేపదే రావడం, తలపై పొలుసులు తగ్గకపోవడం, గోళ్లలో మార్పులు కనిపించడం, కీళ్ల నొప్పులు లేదా వాపు రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే చర్మ వైద్యులను సంప్రదించాలి. సమస్య తీవ్రత, ప్రభావితమైన శరీర భాగాలను బట్టి మందులు, చర్మంపై రాసే ఔషధాలు, కాంతి చికిత్స లేదా శరీరమంతా పనిచేసే మందులను వైద్యులు సూచిస్తారు. సోరియాసిస్‌కు దీర్ఘకాలిక చికిత్స, నిరంతర పర్యవేక్షణ అవసరం. ముఖ్యంగా ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సరైన సమయంలో గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సాధారణ జీవితాన్ని కొనసాగించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు

హైదరాబాద్ :తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్?ఐఆర్? ప్రక్రియలో భాగంగా నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు. ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్? ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నా యి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూమరేషన్? పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య



ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవ డానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు దు ద్రువీకరణ ఎందుకివ్వాలి?ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్? ఫారంపై సంతకం పెట్టాలి.ఎన్యూమరేషన్? పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ధ్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్?ఐఆర్?కు ?ముందు హైదరాబాద్? మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

సూర్యాపేటలో 150 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్



సూర్యాపేట, నవంబర్ 1: జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి లభ్యమవడం కలకలం రేపింది. 150 కిలోల గంజాయిని తరలిస్తున్న యువకులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.సూర్యాపేట జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు.. జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 150 కేజీల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు యువకుల ముఠాపై పోలీసులు దాడి చేశారు. కాగా.. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో ముగ్గురు పరారయ్యారు. ఈ మేరకు నిందితుల నుంచి 150 కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసున్నారు. రాజమండ్రి నుంచి బెంగళూరుకు గంజాయిను తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ దందాతో ఎవరెవరికి సంబంధం ఉంది. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి వీరికి ఎలా లభించింది అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ ఆస్ట్రేలియా బృందం



హైదరాబాద్ :బీఆర్ఎస్ ఆస్ట్రేలియా బృందం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆ ర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా బృందం సభ్యుడు వంశీ సాధు కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కేటీఆర్‌ను ఆహ్వానించారు. ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, తెలంగాణ సమాజ అభ్యున్నతికి బీఆర్ఎస్ ఆస్ట్రేలియా చేస్తున్న కృషిని కేటీఆర్ అభినందించారు. విదేశాల్లో ఉంటూ పార్టీ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చేస్తున్న కృషిని ప్రశంసించారు.తమ నాయకుడు కేటీఆర్ ఆస్ట్రేలియా బీఆర్ఎస్ బృందం చేస్తున్న సేవలను అభినందించడం ఎంతో సంతోషంగా, ప్రోత్సాహకరంగా ఉందని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా వ్యవస్థాపక అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి తెలిపారు. భవిష్య త్తులోనూ పార్టీ అభివృద్ధికి, తెలంగాణ సమాజ సేవకు మరింత అంకితభావంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. కేటీఆర్‌ను వంశీ సాధు , దీక్షిత ,తమ కుటుంబ సభ్యులతో కలిశారు.

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు.. 43 మంది మహిళలకు విముక్తి

హైదరాబాద్ : హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు నిందితుల చెర నుంచి 43 మంది మహి ళలకు విముక్తి కల్పించిన పోలీసులు ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు ఐవీఎఫ్, ఫెర్టిలి టీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల



విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.దాడుల సమ యంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్య కలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు.మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నా రు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై బేగంపేట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) రెగ్యులేషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది.

గ్రామాలకు విస్తరించిన రియల్ దందా సాగు భూముల్లో వెలుస్తున్న ప్లాట్లు

హైదరాబాద్ :పట్టణాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగిన వసతుల కల్పన కష్టసాధ్యమవుతోంది. దీంతోపాటు పట్టణాల విస్తీర్ణం పెరుగుతుండటంతో వాటి సమీపంలోని గ్రామాల్లో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయి. దీన్ని ఆసరాగా పలువురు ముందస్తుగా తక్కువ ధరకు స్థలాలను కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అయితే కొనుగోలు చేస్తున్న వాటిల్లో ఎక్కువగా సాగు భూములే ఉండటంతో పలు ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాటిని ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరుపుతున్నారు. వాటిని కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో చిక్కులు ఎదురయ్యే అవకాశముంది.సాగు భూముల్లో వెలుస్తున్న ప్లాట్లుకాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ పంచాయతీ నామానగర్ సమీపంలో వ్యవసాయ భూమిని మూడేళ్ల కిందట కౌటాల మండలానికి చెందిన ఓ నాయకుడు



కొనుగోలు చేశారు. ఆ భూమిని ఇటీవలే ప్లాట్లుగా విభజించి సిమెంట్ పోల్స్?తో హద్దులను ఏర్పాటు చేశారు. ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన ఒకరిద్దరు ఇంటి నిర్మాణాలకు ఇటుక కూడా తెచ్చుకున్నారు. కాగజ్‌నగర్-పెంచికల్‌పేట్ మెయిన్‌రోడ్ పక్కనే ఉండటంతో ఇక్కడ ఫుల్ డిమాండ్ ఉంది. ఈ ప్రాంతంలో గుంట విస్తీర్ణానికి రూ.2 లక్షల ధర పలుకుతోంది. నిబంధనలు యథేచ్ఛగా తుంగలోతొక్కి ప్లాట్ల దందా కొనసాగిస్తున్నప్పటికీ రాజకీయనాయకుల అండదండలతో చర్యలకు రెవెన్యూ అధికారులు సాహసించలేక పోతున్నారు.యాజమాన్య బదిలీ కాదని తెలిసినాకాగజ్‌నగర్ మండలంలోని ఉమ్మడి నజ్రుల్‌నగర్ పంచాయతీ గ్రామాల్లోని బెంగాలీలకు పునరావాసం కింద రాష్ట్ర ప్రభుత్వం సాగు భూములను సమకూర్చింది.తక్కువ ధరకు కొనుగోలు చేసి, కొంత మంది స్థిరాస్తి దందాను కొనసాగిస్తున్నారు. అయితే ఈ భూములకు పట్టా ట్రాన్స్ఫర్ కాదని తెలిసి కూడా ఇంటి నిర్మాణాలకు ఏమి కాదనే ధీమాలో పలువురు కొనుగోలు చేస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతాంగానికి తీరని నష్టం

మహబూబ్ నగర్ : ఎల్ నినో పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. జిల్లాలోని నవాబ్ పేట మండలం అమ్మాపూర్ గ్రామంలో మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎండిన పంటలను పరిశీలించి, రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలు కరువు వచ్చినా తట్టుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను డిజైన్ చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా కాళేశ్వరాన్ని నిర్మించి లక్షలాధి ఎకరాలకు నీరందించారని గుర్తు చేశారు. పంటలు వేసుకున్న రైతులకు నీరందించక, కరెంటు ఇవ్వక కాంగ్రెస్ తీరని నష్టం చేస్తుందని విమర్శించారు. ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయకపోవడం వల్లే ఈ ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నవాబ్ పేట లో వందల ఎకరాలు ఎండిపోతే కరువు మండలంగా ప్రకటించలేదని విమర్శించారు. నవాబ్ పేట, మిడ్జిల్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



యాదాద్రి జిల్లాలో దారుణం.. కిలో బంగారం కోసం వ్యక్తి హత్య..



యాదాద్రి భువనగిరి, నవంబర్ 1: జిల్లాలో దారుణ హత్య ఘటన తీవ్ర కలకలం రేపింది. చౌటుప్పల్ మున్సి పాలిటీ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో జోగిని రాళ్లబండి సుధాకర్ (48)ను గుర్తుతెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. సుధాకర్ స్వామిని కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన నిందితులు.. అనంతరం ఆయన వద్ద ఉన్న భారీ మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. సుమారు కిలో బంగారం, అర కిలో వెండి ఆభరణాలను అపహరించడంతో పాటు, మృతుడికి చెందిన కారును సైతం తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీయడంతో పాటు జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారింది.హత్య అనంతరం స్వామి కారుతో పరారైన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అస్సాంకు చెందిన దుండగులుగా గుర్తించిన పోలీసులు.. వారు కారులో వెళ్తున్న క్రమంలో సిద్దిపేట సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు హత్య జరిగిన విషయం తెలుసుకున్న ఎస్పీ అక్షాంష్ యాదవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హత్యకు గల అసలు కారణాలు ఏమిటి? నిందితులు సుధాకర్‌ను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు? దోపిడీ కోసమే ఈ ఘాతుకానికి పాల్పడ్డారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. భారీ మొత్తంలో ఆభరణాల అపహరణ, మృతుడిని కాళ్లు చేతులు కట్టేసి హతమార్చిన తీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

సన్నబియ్యం ధరలకు కళ్లెం.. తెలంగాణలో గరిష్ఠ ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్:
తెలంగాణలో సన్న బియ్యం ధరల నియంత్రణకు చర్యలు రకాలను బట్టి గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం నిర్ణీత ధరల కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక కూకట్‌పల్లిలో తనిఖీలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులుప్రతి దుకాణంలోనూ ధరల పట్టిక తప్పనిసరి తెలంగాణలో సన్న బియ్యం ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మిల్లర్లు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, అక్రమ నిల్వల ద్వారా ధరలను పెంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ రంగంలోకి దిగింది. వినియోగదారులపై అదనపు భారం పడకుండా వివిధ రకాల సన్న బియ్యంపై గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.శనివారం మిల్లర్లు, వ్యాపారులతో



నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ధరలను ఖరారు చేశారు. తాజా నిర్ణయం ప్రకారం.. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలోకు గరిష్ఠంగా రూ.66, తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ రకం రూ.74, అలాగే హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాలను రూ.79 మించి విక్రయించకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరల పట్టికను ప్రతి దుకాణంలోనూ వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల మార్కెట్‌లో నాణ్యమైన సన్నబియ్యం కిలో రూ.75 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్న నేపథ్యంలో, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో తూకంలో తేడాలు, ఎంఆర్‌పీ స్టిక్కర్ల ట్యాంపరింగ్ వంటి ఉల్లంఘనలపై ఆరు కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 420తో పాటు నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

మోతె చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నిధులు మంజూరైన పనులకే వినియోగించాలి: ఎంపీ ధర్మపురి అర్వింద్



జగిత్యాల: అమృత్ 2.0 పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జగిత్యాల పట్టణంలోని మోతె చెరువులో చేపడుతున్న సుందరీకరణ పనులను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బోగ శ్రావణితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎంపీ అర్వింద్.. అభివృద్ధి పనుల కోసం మంజూరైన నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా, నిర్దేశించిన పనులకే పూర్తిస్థాయిలో వినియోగించాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ అర్వింద్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, పట్టణ అధ్యక్షుడు కాశెట్టి తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్లు నిమ్మల నాగరాజు, గట్టిపెల్లి మానస జ్ఞానేశ్వర్, జిల్లా, పట్టణ, మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోరియాసిస్ అంటే ఏమిటి.. ఎలా వస్తుంది.. లక్షణాలు ఎలా ఉంటాయి..?



చర్మంపై తరచూ దురద రావడం, పొడిబారడం, ఎర్రని మచ్చలు ఏర్పడడం, మందపాటి పొలుసుల్లా చర్మం ఊడిపోవడం వంటి లక్షణాలను చాలామంది సాధారణ చర్మ సమస్యలుగా భావిస్తుంటారు. కొందరు వీటిని ఎగ్జిమా లేదా చుండ్రుగా పొరబడుతూ సొంత వైద్యం చేసుకుంటారు. అయితే ఇవి సోరియాసిస్ అనే దీర్ఘకాలిక వాపు సంబంధిత చర్మ వ్యాధి లక్షణాలు కూడా అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది రోగనిరోధక వ్యవస్థలో వచ్చే మార్పుల వల్ల ఏర్పడే వ్యాధి. చర్మ కణాలు వేగంగా వృద్ధి చెందడం వల్ల చర్మంపై ఎర్రని మచ్చలు, మందపాటి పొలుసులు ఏర్పడతాయి. మోచేతులు, మోకాళ్లు, అరచేతులు, అరికాళ్లు, తల చర్మం, గోళ్లపై ఈ సమస్య కనిపించే అవకాశం ఉంటుంది. కొందరిలో కీళ్ల వాపు, నొప్పి వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. దీనికి పూర్తిస్థాయి శాశ్వత నివారణ లేనప్పటికీ సరైన చికిత్సతో లక్షణాలను నియంత్రించుకోవచ్చు.లక్షణాలు ఎలా ఉంటాయి..సోరియాసిస్‌కు వంశపారంపర్య కారణాలు కూడా ఉండే వీలు ఉంటుంది. కుటుంబంలో దగ్గరి బంధువులకు ఈ సమస్య ఉంటే ఇతరులకు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. అయితే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా వస్తుందని కాదు. ఎగ్జిమా కూడా దురద, పొడిబారడం, చర్మంపై వాపు వంటి లక్షణాలను కలిగిస్తుంది. కానీ ఈ రెండు వ్యాధుల వెనుక కారణాలు, లక్షణాలు వేర్వేరుగా ఉంటాయి. ముఖ్యంగా తలపై సోరియాసిస్ వచ్చినప్పుడు చాలామంది దానిని సాధారణ చుండ్రుగా భావించి యాంటీ డాండ్రఫ్ షాంపూలు వాడుతుంటారు. అయినప్పటికీ సమస్య తగ్గకపోతే చర్మ వైద్యులను సంప్రదించాలి. గోళ్లు మందంగా మారడం, రంగు మారడం, కీళ్ల నొప్పులు, వాపు వంటి లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకూడదు. సోరియాసిస్‌తో బాధపడేవారిలో కొందరికి మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.కారణాలు ఏమిటి..మానసిక ఒత్తిడి, ధూమపానం, మద్యపానం వంటివి సోరియాసిస్ లక్షణాలను మరింత తీవ్రం చేస్తాయి. అలాగే కొన్ని ఇన్ఫెక్షన్లు, చర్మానికి గాయాలు కావడం, చల్లని వాతావరణం, కొన్ని మందులు కూడా సమస్యను పెంచే అవకాశం ఉంటుంది. చర్మంపై మచ్చలు, దురద కారణంగా ఆత్మవిశ్వాసం తగ్గడం, నిద్రలేమి, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు ఎదురవుతాయి. మరోవైపు ఒత్తిడి పెరగడం వల్ల వ్యాధి లక్షణాలు మళ్లీ తీవ్రమవుతాయి. ఈ సమస్యను నియంత్రించుకోవడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ధూమపానానికి దూరంగా ఉండడం, మద్యపానాన్ని పరిమితం చేయడం అవసరం.

చర్మం పొడిబారకుండా తరచూ మాయిశ్చరైజర్లు ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. సువాసనలు లేని మందపాటి క్రీములు, లేపనాలు చర్మంలోని తేమను కాపాడడానికి సహాయపడతాయి. స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ రాయడం, మృదువైన శుభ్రపరిచే ఉత్పత్తులను ఉపయోగించడం మంచిది. వేడినీటితో స్నానం చేయడం, చర్మాన్ని గట్టిగా రుద్దడం, కఠినమైన సబ్బులు వాడడం మానుకోవాలి.ఎలాంటి జాగ్రత్తలను పాటించాలి..సోరియాసిస్ లక్షణాలు ఉన్నవారు సొంతంగా ఇంటి చిట్కాలు ప్రయత్నించడం లేదా వైద్యుల సలహా లేకుండా మందులు, ముఖ్యంగా స్టెరాయిడ్ క్రీములు ఉపయోగించడం మంచిది కాదు. చర్మానికి చికాకు కలిగించే ఫేషియల్స్, కెమికల్ పీల్స్, బ్లీచింగ్, గట్టిగా స్క్రబ్ చేయడం వంటి సౌందర్య చికిత్సలకు దూరంగా ఉండాలి. గోళ్లను శుభ్రం చేసుకునేటప్పుడు వాటి చుట్టూ ఉన్న చర్మాన్ని గట్టిగా కత్తిరించడం లేదా వెనక్కి నెట్టడం కూడా నివారించాలి. మచ్చలు పదేపదే రావడం, తలపై పొలుసులు తగ్గకపోవడం, గోళ్లలో మార్పులు కనిపించడం, కీళ్ల నొప్పులు లేదా వాపు రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే చర్మ వైద్యులను సంప్రదించాలి. సమస్య తీవ్రత, ప్రభావితమైన శరీర భాగాలను బట్టి మందులు, చర్మంపై రాసే ఔషధాలు, కాంతి చికిత్స లేదా శరీరమంతా పనిచేసే మందులను వైద్యులు సూచిస్తారు. సోరియాసిస్‌కు దీర్ఘకాలిక చికిత్స, నిరంతర పర్యవేక్షణ అవసరం. ముఖ్యంగా ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సరైన సమయంలో గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సాధారణ జీవితాన్ని కొనసాగించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి ఎమ్మెల్యే జారె మద్దతు

కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు ఢిల్లీకి పయనం. రామ్‌లీలా మైదానంలో నిరసన ర్యాలీకి హాజరు.

అశ్వారావుపేట: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటానికి మద్దతుగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఢిల్లీకి పయనమయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (ꟻ×=) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అర్హత కలిగిన నిజమైన ఓటర్లు సైతం పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఓటు హక్కును పరిరక్షించడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టింది.

ఓటు హక్కు అనేది ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు



తావులేకుండా చూడాలని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, ప్రతి పౌరుడికి ఓటు హక్కు భద్రత కల్పించడం లక్ష్యంగా పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు.

ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల పిలుపు మేరకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో రేపు నిర్వహించనున్న భారీ నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన సహచర ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్యలతో కలిసి ఢిల్లీకి బయలుదేరారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని ఓటు హక్కు పరిరక్షణకు తమ సంఘీభావం తెలియజేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు సమాన విలువ ఉంటుందని, అర్హులైన పౌరుల ఓటు హక్కుకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదనే ప్రధాన డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఓటర్ల జాబితాలో పారదర్శకత, ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయత, పౌరుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ నిరసన ర్యాలీకి మద్దతుగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఢిల్లీ పర్యటన చేపట్టడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

అనుమతి లేకుండా విధులకు డుమ్మా.. సగం సిబ్బందికి సెలవులు!

కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీతారాణిపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు

జగిత్యాల, అక్టోబర్ 31: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అయినా బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పరిపాలనా పర్యవేక్షణలో వైఫల్యం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. సునీతారాణిని సస్పెండ్ చేశారు.అక్టోబర్ 31న కోరుట్ల ఏరియా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్‌కు సూపరింటెండెంట్ ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరుకానట్లు గుర్తించారు. ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది పర్యవేక్షణ, రోగులకు నిరంతర వైద్యసేవలు అందేలా చూడాల్సిన బాధ్యత కలిగిన అధికారే విధులకు గైర్హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇదే సమయంలో ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిలో దాదాపు సగం మందికి ఒకేసారి సెలవులు మంజూరు చేసినట్లు గుర్తించారు. అత్యవసర వైద్యసేవలు అందించాల్సిన ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఏర్పడేలా సెలవులు మంజూరు చేయడాన్ని పరిపాలనా వైఫల్యంగా పరిగణించారు. సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాల్సిన పర్యవేక్షణ బాధ్యతను విస్మరించడంపై చర్యలకు ఉపక్రమించారు.ఈ పరిణామాల నేపథ్యంలో డాక్టర్ సునీతారాణిని తక్షణమే సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. క్రమశిక్షణ చర్యలు పూర్తయ్యే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. ఈ కాలంలో కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యస్థానాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించారు.

ఢిల్లీ రామ్‌లీలా మైదాన్ ధర్నాలో మంత్రి పొంగులేటితో కలిసి పాల్గొన్న కొడాలి గోవిందరావు

ఓటర్ల హక్కులను కాపాడాలి.. తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలి -- కొడాలి గోవిందరావు

ఖమ్మం: ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొడాలి గోవిందరావు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ꟻ×=) ప్రక్రియలో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని ఆరోపించారు. అధికార బీజేపీకి అనుకూలంగా ఓటర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా ఈ ప్రక్రియ జరుగుతోందని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత



కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, తొలగించబడిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో



చేర్చాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి చేపట్టిన ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం

ఓటు బచావో - దేశ్ బచావో

హుస్నాబాద్:

ఢిల్లీ మహా మార్చ్‌కు హుస్నాబాద్ కాంగ్రెస్ మద్దతు

ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం

ఓట్ బచావో--దేశ్ బచావో నినాదంతో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం చేపట్టిన చలో ఢిల్లీ మహా మార్చ్‌కు హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలిపింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌కు మద్దతు ప్రకటించారు.సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి ఢిల్లీకి వెళ్లి మహా మార్చ్‌లో పాల్గొన్న



కాంగ్రెస్ నాయకులను స్థానిక నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడికి పరిరక్షించాలని కోరారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించారన్న కాంగ్రెస్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడాలని, తొలగించిన పేర్లను తిరిగి చేర్చాలని కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌ను ప్రస్తావించారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే నిరసన కార్యక్ర మాలకు ఎలాంటి ఆటంకాలు కల్పించరాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్, ఆకుల వెంకట్, కౌన్సిలర్లు పిల్లి తిరుపతి, కొండ రజిత, బత్తుల స్వరూప, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి. హసన్, మాజీ సర్పంచ్ లు వంగర మల్లేశం, బొంగోని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, నాయకులు బిక్యా నాయక్, పూదరి శ్రీనివాస్, ముప్పిడి రాజిరెడ్డి, అలువోజు రవీందర్,లక్ష్మణ్,శంకర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రమేష్ ను పరామర్శించిన రాజు నాయక్

- హుస్నాబాద్/ అక్కన్నపేట : హుస్నాబాద్ నియోజకవర్గం, అక్కన్నపేట మండలం చౌటపల్లి మాజీ సర్పంచ్, (బిఆర్ఎస్) అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి గద్దెల రమేష్ తండ్రి గద్దెల రాజమల్లయ్య గత పది రోజుల క్రితం మరణించగా వారి నివాసంలో బిఆర్ఎస్ నాయకులు భూక్యా రాజు నాయక్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఇరుగు రమేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాజమల్లయ్య గారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.



ఎన్నికల్లో ఓటమి పాలైన నిరాశతో ప్రజాస్వామ్య సంస్థలపై కాంగ్రెస్ దాడి

న్యూ ఢిల్లీ :ఎన్నికల్లో ఓటమి పాలైన నైరాశ్యంతో కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలపై దాడి చేస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ విమర్శించారు. వంశపారంపర్య పాలనను కాంగ్రెస్ ప్రోత్సహిస్తోందని, రాజ్యాంగ పరిరక్షకులుగా నటిస్తూ దాని నిబంధనలను బలహీనపరుస్తోందని ఆరోపించారు. విదేశీ శక్తుల ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశంలో అస్థిరతను సృష్టించడానికి ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని విమర్శించారు. 'ఇండీ' కూటమి ర్యాలీకి పోటీగా హరియాణాలో అధికార బీజేపీ చేపట్టిన ర్యాలీ పాల్గొన్న ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు 'లోక్‌తంత్ర బచావో, అరాచక్ హటావో' పేరిట బీజేపీ ర్యాలీలు నిర్వహించింది. ఈ క్రమంలోనే రోహ్‌తక్‌లోని ఛోటూరామ్ పాలిటెక్నిక్ గ్రౌండ్ నుంచి మోడల్ టౌన్‌లోని డి-పార్క్ వరకు నితిన్ నబిన్



పాదయాత్ర చేపట్టారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. 'కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లే రాజ్యాంగాన్ని చించివేశారు' కాంగ్రెస్ ప్రజా తీర్పును పొందడంలో విఫలమై రాజ్యాంగ సంస్థలను నిందిస్తోందని నితిన్ నబిన్ ఆరోపించారు. అదే సమయంలో పార్టీ అంతర్గత ప్రజాస్వామ్య పనితీరును ప్రశ్నించారు. "ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లను వేసి ఎవరు పాలించాలో తీర్పు ఇస్తారు. మీకు ఆ తీర్పు కాంగ్రెస్?కు అనుకూలంగా రాలేదు. ఫలితంగా, మీరు నిరాశ, నిస్పృహలతో నిండిపోయారు. దీంతో రాజ్యాంగ సంస్థలను నిందిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులకు నిజంగా ధైర్యం ఉంటే ముందుగా తమ సొంత పార్టీలో కొనసాగుతున్న 'రాచరికం', రాహుల్ గాంధీ వంశపారంపర్య పాలనను కూల్చివేసి, దాని స్థానంలో ప్రజాస్వామ్యాన్ని స్థాపించాలి. కాంగ్రెస్‌లో ఒకే కుటుంబ పాలనకు మాత్రమే చోటు ఉన్నట్లు కనిపిస్తోంది. రాహుల్ గాంధీ లేదా ఆయన కుటుంబం చెప్పిందే వేదం అనే విధంగా కాంగ్రెస్ నాయకులు పనిచేస్తున్నారు. ఈ దేశ చట్టాలు కూడా రాహుల్ గాంధీ ఇషానుసారం రూపొందించాలని వారు నమ్ముతారు. రాజ్యాంగం ప్రతి మన దగ్గర ఉంది, కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లే దాని పేజీలను చించివేశారు." అని రాహుల్ అన్నారు.మరోవైపు ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ వైఖరిని లక్ష్యంగా చేసుకుని నితిన్ నబిన్ విమర్శలు గుప్పించారు. దేశ ఓటర్ల కంటే చొరబాటుదారులపైనే ఆ పార్టీకి ఎక్కువ నమ్మకం ఉందని ఆరోపించారు. "కాంగ్రెస్‌కు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలపై నమ్మకం లేదు. మరి ఇంకెవరిపై నమ్మకం ఉంచుతారు? 3 కోట్ల మంది చొరబాటుదారులపైనా! రాహుల్ గాంధీ అసలు మీ ఉద్దేశం ఏమిటి? మీరు ప్రజాస్వామ్యాన్ని ఎందుకు సవాలు చేస్తున్నారు ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పు సర్వోన్నతమైనది. ప్రజలు తమ ఓట్లను వేసినప్పుడల్లా మీరు ఓటమిని చవిచూశారు. ప్రమాదంలో ఉందని అంటారు. ఇది ఎలాంటి ద్వంద్వ వైఖరి? గాంధీ కుటుంబం ఆదేశాల ప్రకారం ప్రజాస్వామ్యాన్ని నడపాలని కోరుకుంటున్నారనే విషయం స్పష్టమవుతోంది. కానీ ప్రజాస్వామ్యం దేశ రాజ్యాంగం ద్వారానే పాలన జరగాలి." అని నబిన్ అన్నారు.

పట్టాలెక్కిన బెంగళూరు-ముంబై వందే భారత్ స్లీపర్ రైలు.

బెంగళూరు: బెంగళూరు-ముంబై వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం జెండా ఊపి దీనిని ప్రారంభించారు. 16 కోచ్‌లు ఉన్న ఈ రైలు బెంగళూరులోని సర్ ఎం. విశ్వేశ్వరయ్య టెర్మినల్ (ఎస్ఎంవీటీ) నుంచి బయలుదేరింది. (ఖుఅనవ దీమ్ముతీఖ్ నాశ్రీవవజూవతీ ంతీఖుఅఅ) సోమవారం ఉదయం 6.15 గంటలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్‌కు ఇది చేరుకుంటుంది.



కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయ మంత్రులు వి. సోమన్న, శోభా కరంద్లాజె, పార్లమెంటు సభ్యులు తేజస్వి సూర్య, పి.సి. మోహన్, సి.ఎన్. మంజునాథ్ సహా పలువురు ప్రముఖులు ఈ రైలు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు.కాగా, బెంగళూరు నుంచి ముంబైకి రాత్రి వేళ నడిచే, ప్రయాణికులకు నిద్రించే సౌకర్యం ఉన్న వందే భారత్ స్లీపర్ రైలు నంబర్ 27652 సోమవారాలు తప్ప వారానికి ఆరు రోజులు అందుబాటులో ఉంటుంది. నవంబర్ 2 నుంచి రెగ్యులర్‌గా ఎస్ఎమ్‌వీటీ బెంగళూరు స్టేషన్ నుంచి రాత్రి 7:45 గంటలకు బయలుదేరుతుంది. మరునాడు ఉదయం 11:55 గంటలకు సీఎస్ఎమ్‌టి ముంబైకి చేరుతుంది. ఈ రైలు అనంతపురం, గుంతకల్, రాయచూర్, యాద్గిర్, కలబురగి, షోలాపూర్, పూణె, కళ్యాణ్ రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.మరోవైపు ముంబై-బెంగళూరు మార్గంలో నవంబర్ 3న అధికారికంగా ఈ రైలు ప్రారంభమవుతుంది. తిరుగు ప్రయాణంలో, రైలు నంబర్ 27651 రాత్రి 8:10 గంటలకు సీఎస్ఎంటీ ముంబై స్టేషన్ నుంచి బయలుదేరుతుంది.బెంగళూరుకు చేరుకుంటుంది. ఈ రైలు మంగళవారాలు తప్ప వారానికి ఆరు రోజులు నడుస్తుంది.

బహిరంగంగా మద్యం తాగడాన్ని అడ్డుకున్న హోమ్ గార్డు.. కొట్టి చంపిన ముగ్గురు వ్యక్తులు

చెన్నై: బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీస్ సిబ్బంది హెచ్చరించారు. ఒక గుడి సమీపంలో వారు మళ్లీ మద్యం సేవిస్తూ కనిపించడంతో అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు వ్యక్తులు ఒక హోమ్ గార్డును కొట్టి చంపారు. తమిళనాడులోని అరియలూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 29న రాత్రి వేళ తలవాయి పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ రాజకన్ను, హోమ్ గార్డు వెంకటేశన్ పెట్రోలింగ్ విధుల్లో ఉన్నారు. ఒక ప్రైవేట్ సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవిస్తూ కనిపించారు. పోలీసులు వారిని హెచ్చరించారు. అక్కడి నుండి వెళ్లిపోవాలని చెప్పారు. కాగా, తెల్లవారుజామున ఆ ముగ్గురు వ్యక్తులు వినాయక ఆలయం సమీపంలో మద్యం తాగుతూ మళ్లీ కనిపించారు. కానిస్టేబుల్ రాజకన్ను, హోమ్‌గార్డు వెంకటేశన్ వారిని ప్రశ్నించగా ఆ ముగ్గురు వ్యక్తులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. కానిస్టేబుల్‌ను నిర్బంధించి హోమ్‌గార్డ్ వెంకటేశన్‌పై దాడికి పాల్పడ్డారు. ఆయన తల, ముఖంపై పదేపదే కొట్టారు. తీవ్రంగా గాయపడిన వెంకటేశన్ అక్కడ స్పృహ



తప్పి పడిపోయారు. ఆ తర్వాత ఆ ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. సెందురై ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. తీవ్రంగా గాయపడిన హోమ్‌గార్డు వెంకటేశన్‌ను మొదట తిరుచిరాపల్లిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం తంజావూరు మెడికల్ కాలేజీ ఆసుపత్రికి షిఫ్ట్ చేయగా చికిత్స పొందుతూ ఆయన మరణించాడు. దీంతో నిందితులైన సిలప్పనూరు గ్రామానికి చెందిన మధివనన్, తమరైకన్నన్, పరిధిని అక్టోబర్ 31న పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఈసీని అడ్డుపెట్టుకుని బీజేపీ విజయం- మోదీని సాగనంపాలి, రాజ్యాంగాన్ని కాపాడాలి:

న్యూ ఢిల్లీ :గతంలో విపక్షాలను భయపెట్టేందుకు సీబీఐ, ఈడీ, ఐటీలను వాడుకున్న బీజేపీ, ఇప్పుడు వాటితో పనిజరగకపోవడంతో ఏకంగా ఎన్నికల సంఘాన్ని వాడుకుంటోందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. దిల్లీలోని రామ్?లీలా మైదానంలో ఇండీ కూటమి చేపట్టిన 'చలో దిల్లీ' సభలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను మోదీ, అమిత్ షాలు కాపాడుతున్నారని, ఆయన కోసం ఎంతోమందిని జైలులో పెడుతున్నారని ఆరోపించారు. సీఈసీని అడ్డుపెట్టుకునే బీజేపీ పలు రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచిందని విమర్శించారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు మోదీని సాగనంపాలని పిలుపునిచ్చిన ఖర్గే, "మోదీ హఠావో దేశ్ బచావో" అని నినదించారు .యూపీలో అభివృద్ధి శూన్యం: అఖిలేశ్ రాజ్యాం గాన్ని కాపాడుకోవాలనే తపన దేశంలోని అందరిలో కనిపిస్తోందని సమాజ్ వాదీ పార్టీ అధినేత



అఖిలేశ్ యాదవ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో బీజేపీ ప్రజలను మోసం చేస్తోందని, యూపీలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఒక్క ఉత్తర్‌ప్రదేశ్‌లోనే 1.17 కోట్ల మంది ఓట్లను తొలగించారని ఆరోపించిన ఆయన, బీజేపీ ప్రజల మద్దతుతో కాకుండా ఎన్నికల సంఘం సహకారంతోనే గెలుస్తోందని మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వ్యతిరేక ఓట్లను తొలగించి అనుసరించిన విధానాన్నే దేశమంతా అమలు చేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. యూపీ ఉపఎన్నికల్లో బీజేపీ ఎన్నో అక్రమాలకు పాల్పడిందని, ప్రజలను భయపెట్టి ఓటు వేయకుండా చేశారని అఖిలేశ్ ఆరోపించారు. మహాభారతంలో శకుని పాత్రను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాముడి గుడి విరాళాలను సైతం బీజేపీ చోరీ చేసిందని ఆరోపించిన అఖిలేశ్, బీజేపీ పతనం యూపీ ఎన్నికలతోనే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.'జ్ఞానేశ్‌ను సాగనంపితేనే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోగలం' బంగాల్‌లో ఎన్నికల వ్యవస్థను, అధికార యంత్రాంగాన్ని బీజేపీ హైజాక్ చేసి పూర్తిగా ఓట్ల చోరీకి పాల్పడిందని తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగబద్ధ సంస్థలను లూటీ చేస్తోందని ఆమె మండిపడ్డారు. ముందుగా జ్ఞానేశ్‌ను సాగనంపితేనే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోగ లమని స్పష్టం చేసిన ఆమె, రామ్‌లీలా మైదానం వేదిక నుంచే 'బీజేపీ హఠావో' ప్రతిజ్ఞ తీసుకో వాలని పిలుపునిచ్చారు. మరోవైపు, పేదలు, మైనార్టీలకు ఓట్లు లేకుండా చేయాలని బీజేపీ చూస్తోందని ఎన్నికల్లో భారీ మెజా ర్టీతో గెలిస్తే, రాజ్యాంగాన్ని మార్చాలని చూశా రని తీవ్ర ఆరోపణలు చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్, సర్?కు వ్యతిరేకంగా ఇండియా కూట మి రామ్‌లీలా మైదానంలో చలో దిల్లీ సభ నిర్వహించింది. ఖర్గే నివాసం నుంచి ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలంతా ఓపెన్ టాప్ వాహనంలో సభాస్థ లికి చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా వచ్చిన ప్రతిపక్ష పార్టీల శ్రేణులతో రామ్‌లీలా మైదానం నిండిపోయింది. ఈ ర్యాలీ నేపథ్యంలో దిల్లీ పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు

ప్రజల గొంతుకను కాపాడేందుకే విపక్షాల పోరాటం

న్యూ ఢిల్లీ :కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేశ్‌తో పాటు ఇతరులను జవాబుదారీతనం నుంచి తప్పించుకోనివ్వమని హెచ్చరించారు. భవిష్యత్తులో వీరంతా భారత ప్రజల ప్రతినిధుల ఎదుట జవాబు చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దేశంపై జరుగుతున్న దాడిలో సీఈసీ కేవలం ఒక భాగస్వామి మాత్రమేనని ఆరోపించారు. రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడేందుకు ప్రతిపక్షాలు నిరంతరం పోరాడుతున్నాయని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష కూటమి చేసిన 'ప్రజా అభిశంసన' తీర్మానం సందర్భంగా రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.'దేశంలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయ్'"మేము మిమ్మల్ని (జ్ఞానేశ్, ఇతర అధికారులనుద్దేశించి) తప్పించుకోనివ్వం. దేశంపై దాడికి పాల్పడిన వారందరినీ ఉద్దేశించి నేను మాట్లాడుతున్నాను. దేశంలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడేందుకు విపక్షాలు నిరంతరం పోరాడుతున్నాయి. మేము



చెడ్డవాళ్లం . కానీ రాజ్యాంగాన్ని, దేశ ప్రజల గొంతుకను కచ్చితంగా కాపాడుకుంటాం. జ్ఞానేశ్ కుమార్‌ను కేవలం అభిశంసించడమే కాకుండా, ఆయనపై దేశద్రోహం వంటి ఆరోపణలతో కోర్టులో విచారణ జరగాలి. అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుంది." – రాహుల్ గాంధీ, లోక్‌సభలో విపక్షనేత

దేశంలోని మొత్తం ఓటర్లలో 15 శాతానికి సమానమైన 13.3 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఎస్ఐఆర్ పేరిట తొలగించారని రాహుల్ ఆరోపించారు. "అంటే ప్రతి ఏడుగురు భారతీయులలో ఒకరి పేరును ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. గత లోక్‌సభ ఎన్నికల్లో వీరంతా ఓటు వేసి ఉండొచ్చు. అప్పట్లో ప్రతిపక్షానికి, అధికార పక్షానికి మధ్య ఉన్న ఓట్ల తేడా కేవలం 3శాతం మాత్రమే. ఇప్పుడు ఎన్నికల సంఘమే స్వయంగా ఆ ఓటర్లలో 15శాతం మంది అసలు ఓటు వేసి ఉండకూడదని చెబుతోంది. అంటే 2024 లోక్‌సభ ఎన్నికలు చట్టవిరుద్ధమని, ఆ ఎన్నికల ద్వారా లోక్‌సభలోకి ప్రవేశించిన బీజేపీ సభ్యుల ప్రవేశం కూడా చట్టవిరుద్ధమేనని ఈసీ పరోక్షంగా అంగీకరిస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు.జ్ఞానేశ్ ఎక్కువ కాలం సీఈసీగా కొనసాగలేరు : రాహుల్ఎస్ఐఆర్‌లో అక్రమాలకు సంబంధించి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాల వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని రాహుల్ చెప్పారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఎక్కువ కాలం కొనసాగలేరని అన్నారు. జ్ఞానేశ్‌కు వ్యతిరేకంగా తాము సేకరించిన ఆధారాలను బయటపెట్టిన తర్వాత కూడా బీజేపీ ఆయనను ఆ పదవిలో ఉంచాలని పట్టుపడితే అప్పుడు ఆ పార్టీ అసలు ఉద్దేశ్యం ఏమిటో స్పష్టమవుతుందన్నారు. దిల్లీలో నిర్వహించిన 'మాక్ పార్లమెంట్' సమావేశాన్ని కేవలం ఎంపీలు, పౌరుల సమావేశంగా మాత్రమే కాకుండా ఎన్నికల ప్రక్రియను దెబ్బతీయడంలో భాగస్వాములైన వారందరికీ వ్యతిరేకంగా ప్రయోగించే ఒక రాజకీయ ఆయుధంగా చూడాలని రాహుల్ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్నికల వ్యవస్థను దెబ్బతీసిన వారిలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఉన్నారని ఆరోపించారు.కూటమిలోని పార్టీల ప్రతినిధులు కూర్చోవడానికి ేఆ తర్వాత రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, పౌర సమాజ సంస్థలను ఏకతాటిపైకి తెచ్చే ర్యాలీని చేపట్టాలని విపక్షాలు నిర్ణయించాయి.

దాడులు ఆపితే ఒక బిలియన్ డాలర్‌లు ఇస్తాం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

సౌదీ :సౌదీ అరేబియా హౌతీ తిరుగుబాటుదారులమధ్య దాడులతో పశ్చిమాసియా లో ఘర్షణలు తీవ్రస్థాయికి చేరాయి. సౌదీలోని మౌలిక సదుపాయాలు, చమురు క్షేత్రాలను హౌతీలు డ్రోన్‌లు, క్షిపణులతో టార్గెట్ చేస్తుండటంతో సంపన్న దేశం తీవ్ర ఆర్థిక, ప్రాణ నష్టాలను చవిచూస్తున్నది. హర్మూజ్ జలసంధి లో ట్యాంకర్లపై ఇరాన్ చేస్తున్న దాడులవల్ల గల్ఫ్ దేశాల నుంచి చమురు ఎగుమతులకు కూడా అంతరాయం కలుగుతున్నది.దేశంలోని విమానాశ్రయాలు, చమురు కేంద్రాలపై దాడులు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఎట్టకేలకు హూతీలతో రాజీకొచ్చారు. కాల్పుల విరమణ కోసం ఇరాన్ మధ్యవర్తిత్వంతో తిరుగుబాటుదారులకు ఓ ఆఫర్ ఇచ్చారు. హౌతీలు తమ దేశంపై దాడులను పూర్తిగా ఆపితే 1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.9,500 కోట్లు) ఇస్తామని సౌదీ యువరాజు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మొత్తాన్ని ఇరాన్ ద్వారానే హూతీలకు అందించే అవకాశం ఉంది.ఈ మేరకు ఇజ్రాయెల్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఒప్పందం కోసమే ఇటీవల సౌదీ రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ టెహ్రాన్‌కు వెళ్లినట్లు సమాచారం. ఆయన వచ్చిన సైనిక రవాణా విమానంలోనే హౌతీలకు ఇవ్వదలిచిన మొత్తం డబ్బును తీసుకువచ్చినట్లు తెలుస్తున్నది. అయితే ఈ విషయాన్ని సౌదీ అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. ఇరాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన శాంతి చర్చల్లో టర్కీ ఇంటెలిజెన్స్ చీఫ్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు పాల్గొన్నట్లు తెలిసింది.



ప్రాపర్టీపై వివాదం.. హోటల్‌లో అయిదుగురి కాల్చివేత

గౌహతి:
అస్సాంలోని గౌహతిలో దారుణం జరిగింది. ఓ హోటల్‌లో అయిదురు కాల్చివేతకు గురయ్యారు. ప్రాపర్టీ ఓనర్, లీజ్‌హోల్డర్ మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. హోటల్ బిలాస్ ఇన్‌లో రాత్రి 9 గంటలకు కాల్పులు జరిగాయి. అస్సాం పోలీసు ప్రధాన కార్యాలయానికి 2 కిలోమీటర్ల దూరంలో జరిగింది. ఆరుగురికి బుల్లెట్ గాయాలు కాగా, దాంట్లో అయిదుగురు మృతిచెందినట్లు పోలీసు కమీషనర్ పార్థసారథ మహంత తెలిపారు. నిందితుడిని గణకంట గగోయ్‌గా గుర్తించారు. ప్రాపర్టీ లీజ్‌హోల్డర్ అతను. ఘటన జరిగిన గంటలోనే అతన్ని పల్టన్ బజార్ ఏరియాలో అదుపులోకి తీసుకున్నారు. .32 బోర్ లైసెన్స్ పిస్తోల్‌ను వాడారు. దాన్ని సీజ్ చేశారు. కేసులో దర్యాప్తు జరుగుతున్నది. హోటల్ లీజు అగ్రిమెంట్ అంశంలో గొడవ జరిగిందని, ప్రాపర్టీ వివాదం నేపథ్యంలో ఫైరింగ్ జరిగినట్లు మహంత్ తెలిపారు. మృతిచెందిన అయిదుగురు వ్యక్తులు హోటల్ ఓనర్‌కు సంబంధితులే. దాంట్లో నలుగురు ఒకే కుటుంబసభ్యులు. ఏడాది క్రితం గగోయ్ హోటల్‌ను లీజుకు తీసుకున్నాడు.



ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు- ఫారం 6లో మార్పు పిటిషన్లపై విచారణ

న్యూ ఢిల్లీ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు సుప్రీంకోర్టు 10 రోజుల గడువు ఇచ్చింది. ఎస్ఐఆర్ చట్ట నిబంధనలకు అనుగుణంగానే చేపట్టామని, ఈ ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలను ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. మరోవైపు, బిహార్‌లో ఎస్ఐఆర్ సందర్భంగా ఓటరు నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో సుప్రీంకోర్టు అనుమతి లేకుండానే మార్పులు చేశారన్న ఆరోపణలపై దాఖలైన తాజా పిటిషన్‌పైనా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల సంఘం సోమవారం రాత్రి దాఖలు చేసిన అఫిడవిట్‌పై పది రోజుల్లోగా ప్రత్యుత్తర అఫిడవిట్ సమర్పించాలని తొలి పిటిషనర్ రాకేశ్ కుమార్ సింగ్ తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను



పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యురాలు దోలా సేన్ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై ఎన్నికల సంఘం, ఇతర సంబంధిత పక్షాలకు కూడా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ఫారం-6లో మార్పులపై వివాదంబిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫారం-6లో మార్పులు చేశారంటూ దోలా సేన్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది, ఎంపీ మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఫారం-6లో చేసిన మార్పులకు సుప్రీంకోర్టు ఆమోదం ఉందని ఎన్నికల సంఘం తప్పుగా పేర్కొంటోందని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారం-6లో ఎలాంటి మార్పులూ చేయలేదని తన 248 పేజీల అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం విచారకరమని పేర్కొంది.ఎస్ఐఆర్‌కు చట్టబద్ధత ఉందన్న ఈసీప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈసీ తన వైఖరిని వెల్లడించింది. ఎస్ఐఆర్ నిర్వహణకు చట్టపరమైన అధికారం ఉందని, సంబంధిత ఉత్తర్వులకు ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని అఫిడవిట్‌లో పేర్కొంది. ఈ అఫిడవిట్‌ను కోర్టులో దాఖలు చేయడానికి కూడా ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఉప ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేతురు తరఫున ఈ సమాధానాన్ని దాఖలు చేశారు.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237